నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
బుధవారం | జూలై 24, 2024 | www.navatelangana.com

కార్యదర్శిని సన్మానించిన తీగలపల్లి గ్రామనాయకులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ గ్రామ కార్యదర్శిల బదిలీలలో భాగంగా నవాబుపేట మండలం తీగలపల్లి గ్రామం నుంచి బదిలీపై వెళ్లిన గ్రామ కార్యదర్శి నర్మదను గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచులు జంగయ్య, బాలకృష్ణయ్య, వార్డు సభ్యులు కలిసి గ్రామ కార్యదర్శిని శాలువలతో ఘనంగా సన్మానించారు. అదే గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా కార్యదర్శి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు చెన్నయ్య, నరేందర్, శ్రీనివాసులు, బాలయ్య ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్, గ్రామ పంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ మార్చడంతో .. పింఛన్‌దారుల ఇబ్బందులు



బాలానగర్ : బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామంలో గత 50 సంవత్సరాల నుంచి ఒకే దగ్గర ఉత్తరాల బట్వాడ పెన్షన్ టెలిగ్రాములు అత్యవసర సేవలకు గ్రామంలో రచ్చకట్ట వద్ద ఉన్న పోస్టాఫీసును మార్చటంతో పింఛన్ దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఒక సెటరులో బాలానగర్ మండలం జాలిగడ్డ తాండకు చెందిన ఒక గిరిజన మహిళకు అప్పజెప్పటంతో వారు ఎప్పుడు వస్తున్నారు... ఎప్పుడు పోతున్నారో ఎవరికి తెలియదు. మంగళవారం పింఛన్ కోసం పింఛన్‌దారులు బారులు తీరారు. చినుకులకు సైతం అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా తమ వద్ద చిల్లర లేకపోవడంతో ఆరు రూపాయల కోసం ఒక్కొక్కరికీ అప్పజెప్పున్నట్లు తెలిసింది. ఈ గ్రామం చుట్టుపక్కల వీరన్న పల్లి, సూరారం, భీమారం, మామిడి గుట్ట, బండపల్లి గ్రామాలకు చెందిన వారు అధికంగా ఉన్నారు. ఇప్పటికైనా ఎప్పుడు తెరిచే విధంగాఅధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల ఒకటో తారీకు రావాల్సిన పింఛన్ 23న రావటంతో ఇబ్బందులు పడాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

వలసల జిల్లాకు ఒరిగిందేమీలేదు..!

- కేంద్ర బడ్జెట్లో పాలమూరుకు మొండిచేయి
- పాలమూరు రంగారెడ్డి కి జాతీయ హోదా కరువు
- కేంద్ర పథకాలకు నోచుకోని పాలమూరు
- ఎన్డీఏ కూటమికి ప్రయోజనాలు కల్పించే బడ్జెట్
- రాజకీయ పార్టీలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వలసల జిల్లా పాలమూరుకు తీరని అన్యాయం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ పథకాలలో ఏట బడ్జెట్లో వివక్ష కొనసాగుతోంది. ఉమ్మడి మహబూబబ్‌నగర్‌తో పాటు. రంగారెడ్డి నల్లగొండ వికారాబాద్ హైదరాబాద్ జిల్లాలకు తాగు సాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా లభిస్తుందని అందరూ ఊహించారు. అయితే బడ్జెట్లో ఆ ఊసే లేకపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఎన్డీఏ కూటమితో జతకట్టిన రాజకీయ పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు పట్ల పునరాలోచన చేసి నిధులను కేటాయించాలని రాజకీయ నాయకులు కోరుతున్నారు. పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తొమ్మిది రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తం 48.21 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించగా.. వివిధ మార్గాల ద్వారా ఆదాయం 32.07 (పన్నుల ఆదాయం రూ.28 లక్షలు కోట్లు.. పన్నేతర ఆదాయం రూ.4 లక్షలు) లక్షల కోట్లుగా పేర్కొన్నారు. ద్రవ్యలోటు 4.9 శాతంగా వివరించారు. పట్టణాల్లో గృహ నిర్మాణం కోసం రూ.2.2 లక్షలు కేటాయింపు. వ్యవసాయం అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు. విద్య నైపుణ్యాభివృద్ధికి రూ.48 వేల కోట్లు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. కేటాయింపులు ఎంత భారీవైన పాలమూరు లాంటి వలసల జిల్లా వెనుకబడ్డ జిల్లాపై కేంద్ర ప్రభుత్వం వివక్ష కనబరుస్తున్నారని పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఉద్యోగ కల్పన నైపుణ్యత పెంపు తదితర అంశాలను పెంపుదల చేస్తామని చెప్పినప్పటికీ పాలమూరు లో అవకాశాలపై ఏమాత్రం ప్రకటన చేయలేదు. మౌలిక వసతులు సామాజిక న్యాయం తదితర అంశాలు ఉన్నప్పటికీ వెనుకబడిన ప్రాంతాలకు ఏ మేరకు సహకరిస్తారో చూడాలి.



రైతు, యువత సంక్షేమం ..



పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలో 9 రంగాలను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా వికసిత్ భారత్ లక్ష్యసాధన భాగంగా రైతు, యువజన సంక్షేమంతో పాటు గ్రామీణ అభి వృద్ధి లక్ష్యంగా ఉంది. గత ఎన్నికల సమ యంలో భారత ప్రజానీకానికి ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉంది. వ్యవసాయం అనుబంధ రం గాలను అభివృద్ధి పరిచేందుకు గతంలో కంటే అత్యధికంగా నిధులను కేటాయించడం రైతు పక్షపాతి అని మరోసారి రుజువైంది. భారీ ఎత్తున ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అత్యధికంగా నిధులను కేటాయించడం

– జక్కా రఘునందన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు.

రాష్ట్ర పునర్విభజన చట్టాల అమలులో విఫలం..



2014 తెలంగాణ రాష్ట్ర పునర్విభజన సందర్భంగా పేర్కొన్న చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తెలంగాణ వంటి వెనుకబడిన రా ష్ట్రాలకు ఈ చట్టాలు అత్యవసరం. పార్లమెంట్లో టిఆర్ఎస్ వంటి సామాజిక స్పృహ కలిగిన పార్టీలు లేకుంటే ఎలా ఉంటుందో నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చూ స్తే తెలుస్తుంది. గతంలో ఎంపీలుగా ఉండి తెలంగాణలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యల పట్ల కేంద్ర ప్రభు త్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తూ పార్లమెంట్లో చర్చ పె ట్టారు. ఇప్పుడు బీజేపీ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో నోరుమెదపకపోవడం వారి రాజకీయ పరిణతికి నిదర్శనం.

– వంగినేని అభిలాషరావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

తెలంగాణకు మొండి చేయి..



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి సంబంధించిన ప్రాతినిధ్యం లేకపోవడం ఆందోళన కలిగించే విషయం. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా వస్తుందని అన్ని రాజకీయ పార్టీలు ఊహించాయి. జాతీయ హెూదా కల్పించకపోగా కనీసం ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యత సైతం మర్చిపోయారు. ఇప్పుడు కేటా యించిన బడ్జెట్లో తెలంగాణతో పాటు రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. రైల్వేలు జాతీయ రహదారులు కేంద్ర విద్యాల యాలతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.

– ఎండీ జబ్బార్ , సీపీఐఎం జిల్లా కార్యదర్శి, వనపర్తి .

సామాజిక న్యాయాన్ని మరిచిన బీజేపీ ..



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పాలమూరుకు తీవ్ర నిరాశ కలిగించింది. సామాజికంగా దళిత బహుజనులకు బడ్జెట్ కుదించింది. దళిత బహుజనుల కోసం నైపుణ్యతను పెంచే శిక్షణా కేంద్రాల విషయంలో బడ్జెట్ పెట్టకపోవడం విడ్డూరం. కేంద్ర ప్రభుత్వం అత్యంత వెనుకబడిన ఎస్సీ ,ఎస్టీ , బీసీలను ఆర్థికంగా బలోపితం చేసే విధంగా ఒక ప్రత్యేక కార్యా చరణను ప్రారంభించాలి. ఆ దిశగా ప్రణాళికను రూపొందించాలి. పునరా లోచించి బడ్జెట్ రూపకల్పన చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతాం.

– పృథ్వీరాజ్ , బీఎస్పీ రాష్ట్ర నాయకులు

తెలంగాణకు రిక్త హస్తం



తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రిక్తహస్తమే ఎదురయింది.ప్రత్యేక నిధులు ఇవ్వ డంలో వివక్ష కనపరిచింది. పక్క రాష్ట్రం ఆంధ్ర రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి తెలంగాణను విస్మరించడం సరికాదు. పక్క రాష్ట్రానికి ఎంతఇచ్చారో వెనుకబడిన తెలం గాణకు అంతకంటే ఎక్కువ ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి జరగాలంటే కేంద్రం నిధులను కేటాయించాలి.

ఏపీ మాదయ్య ప్రత్యేక ప్యాకేజీ తెలం గాణకు ఇవ్వాలి. తెలంగాణపై కేంద్రం వైఖరి సరైంది కాదు.

– సుంకి రెడ్డి , రాఘవేందర్ రెడ్డి , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కల్వ కుర్తి.

మిల్లర్లు బియ్యాన్ని సకాలంలో అందించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్‌నగర్ : సీ.ఎం.అర్ డెలివరీ బియ్యాని నిర్దేశించిన సమయంలో ప్రభు త్వానికి అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్‌లు, పౌర సరఫరాల అధికారులతో సీ.ఎం.అర్ డెలివరీ పై కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లర్లకు అందరికీ ఐ.డీ.ఓ.సీ. మీటింగ్ హాల్లో వానాకాలం సీజన్ (ఖరీఫ్) 2023-24 లో 55 శాతం సీఎంఆర్ పూర్తి చేసినట్లు, యాసంగి(రబీ)సీజన్ కు సంబంధించి 25శాతం పూర్తయినట్లు తెలిపారు. 2023-24 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (ఎఫ్.సీ.ఐ) మిగిలిన వాటిని రోజువారీగా, వారం వారీగా లక్ష్యాన్ని నిర్దేశించి ఆగస్టు నెల 15వ తారీకు లోపల మిల్లర్ లు డెలివరీ చేయాలని ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి, పౌరసరపరాల మేనేజర్ డీఎం (సీ.ఎస్), డీటీ (ఎన్ఫోర్స్మెంట్స్) నిరంతర పర్యవేక్షణ జరిపి త్వరితగతిన సీఎంఆర్ టార్గెట్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సీఎంఆర్ మొదలుపెట్టని రైస్ మిల్లర్లకు సీఎంఆర్ మొదలుపెట్టి త్వరగా ఎఫ్.సీ.ఐ కి డెలివరీ చేయాలని ఆదేశించారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ - జడ్చర్ల



వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్క రించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయా సం ఘాల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్చర్ల మండల కేంద్రంలోని వసతి గృహాల్లో ముఖ్యంగా బాలికల కాలేజ్ వసతి గృహాల్లో నోట్స్, స్నానానికి వేడి నీళ్లు. కాస్మోటిక్ చార్జీలు, మెనూ ప్రకారం భోజనం అందించాలని, బాలురకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో ప్రతి ఆదివారం అందించే చికెన్ అంతంతమాత్రమే పెడుతున్నారని అన్నారు. చెత్త చెదారం, పురుగుల కారణంగా రంగు మారిన నీటిని తాగడం వల్ల విద్యా ర్థులు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఎస్సీ, బీసీ రెండు వసతి గృహాలకు వేరు వేరు టాయిలెట్స్ స్నానపు గదులు ఏర్పాటు చేయాలని వసతిగృహాల్లో సర్వే చేయగా సర్వేకొచ్చిన అంశాలు వచ్చాయని ప్రజా సం ఘాల నాయకులు పీ. జగన్, వసియా బేగం పేర్కొన్నారు. బాలికల ఎస్టీ కాలేజ్ వసతి గృహంలో ప్రహరీ నిర్మాణం, నీటి కాలువల నిర్మాణం చేపట్టాలని, విద్యార్థులు ప్రజా సంఘాల నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లి చదువుకోవాలన్న ఐదు లేదా ఆరు కిలోమీటర్లు కాలినడకన వెళ్లే పరిస్థితి నెలకొందని, సంబంధిత అధికారులు వసతి గృహాలను విజిట్ చేసి ఆయా సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే మండల కేంద్రంలోని వెయ్యి పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల కొరతను తీర్చాలని, వర్కర్లను పునరుద్ధరించాలని, మందులు ఇం జక్షన్లు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం పజా సంఘాల ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకురాలు నాగలక్ష్మి , వసియా బేగం ,జ్యోతి , సంధ్యారాణి, లలిత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పీ జగన్ మండల అధ్యక్షులు పోలమోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు మహేష్

నవతెలంగాణ - జడ్చర్ల



కార్మికుల సమస్యల పరిష్క రించాలని, లేనిచో సమ్మె తప్పదని జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు వెంకటేష్, కేశవులు, పట్టణ అధ్యక్షుడు మహేష్‌లు హెచ్చరించారు. జడ్చర్ల మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికు ఉద్యో గుల సమస్యలపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఎస్.రాజయ్యని కలసి వినతి పత్రం సమర్పి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేట గిరీల వారీగా వేత నాలు అమలు చేయాలని, జడ్చర్ల మున్సిపాలిటీ ఏర్పడిన 2012 నుంచి కార్మికులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, 10 సంవత్స రాల తర్వాత పాలక వర్గం వచ్చిన తర్వాత కూడా తమ జీవన విధానంలో మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శానిటేషన్ విభాగం కార్మికులకు ఒకపూట పని విధానం అమలు చేయాలని, సీడీఎంఏ ఆదేశాల ప్రకారం రావాల్సిన మహిళా కార్మికు లకు చీరలు, డ్రెస్సు లు, యూనిఫామ్‌లు, గ్లౌజులు, మాస్కులు, సేఫ్టీ పరిక రాలు ఇవ్వాలని అన్నారు. శానిటేషన్ విభాగంలో ప్రత్యక్ష హాజరు విధానం ప్రవేశ పెట్టాలని, 2012 నుంచి 2014 వరకు కార్మికుల వేతనాల్లో కటింగ్ చేసిన ఈపీఎఫ్‌ను ఆ నిధికి జమ చేసినా కూడా కార్మికుల వ్యక్తిగత అకౌంట్లో జమ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మికులు చనిపోయిన ఇప్పటివరకు ఈపీఎఫ్ నుంచి రావలసిన బెనిఫిట్స్ ఆ కుటుంబాలకు రాకుండా పోయిం దన్నారు. కాంటాక్ట్ , ఔట్సోర్సింగ్ విభాగం బిల్ కలెక్టర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జూనియర్ అసిస్టెంట్ , కంప్యూటర్ ఆపరేటర్ కేటాయించాలని డిమాండ్ చేశారు. శానిటేషన్ ఇనిస్పెక్టర్ డిప్యూటేషన్ రద్దు చేయాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని, లేనిచో రాబోయే రోజుల్లో దశలవారి పోరాటాలు చేస్తూ, సమ్మెకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు విజయకుమార్, పాండు,కరీమ్,అంజమ్మ దేవమ్మ స్వరూప, శివకుమార్, సాయి పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్‌లో అంతర్జాతీయ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) పర్యావరణానికి అంకితమైన 8వ బాబుల్ ఎకో ఫిల్మ్ ఫెస్టివల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించారు. మంగళవారం ఎన్టీఆర్ ఫిల్మ్ క్లబ్, ఎకో క్లబ్, సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ , బాబుల్ ఫిల్మ్ సొసైటీ, హైదరాబాద్. కలిసి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కెప్టెన్ డా. ఎం. విజయ్ కుమార్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జరుగుతున్న సామాజిక అంశాల పట్ల వినూత్న ఆలోచన విధానంతో వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే నేపథ్యంతో మా కళాశాలలో ఎన్టీఆర్ ఫిల్మ్ క్లబ్ ఏర్పాటు చేశాం దీని ద్వారా మా విద్యార్థిను లు ఎన్నో షార్ట్ ఫిల్ములు చేశారన్నారు. ప్రతి వ్యక్తి ఈ ప్రకృతికి అనుకూలంగా ప్రవర్తించాలే తప్ప ప్రతికూలంగా కాదని అన్నారు.ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి ప్రకో పానికి మనమంతా బలి కావాల్సిందే, పర్యావరణ సుస్థిర నిర్మాణ అభి వృద్ధికి మనపై చాలా బాధ్యత ఉందని, నదులు అడవులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జ్యూరీ చైర్మన్, సీనియర్ న్యాయవాది ఎస్ మల్లా రెడ్డి మాటాడుతూ చట్టాలు ముఖ్యమే అ యితే పర్యావరణాన్ని పరిరక్షించడానికి చట్టాలు మాత్రమే సరిపోవు మన జీవన విలువలలో పర్యా వరణ పరిరక్షణను ఒక భాగంగా చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ధర్మకారి డాక్టర్ రాంకిషన్ మాట్లాడుతూ మానవులు అభివృద్ధి పేరుతో భూమిని కొల్లగొడుతున్నారని, పాలమూరు యూనివర్సిటీ ఓ ఎస్‌డీ టు వీ సీ డాక్టర్ డీ. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రకృతిపై నీకు ఎంత అధికారం ఉందో చీమకు కూడా అంతే అధికారం ఉంటుం దన్నారు. ఈ ప్రకృతి మన తల్లి లాంటిది కనుక మనమే కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిల్మ్ డైరెక్టర్స్ డానియల్ లిర్, జూలియన్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్, ఎన్టీఆర్ ఫిల్మ్ క్లబ్ కన్వీనర్ డాక్టర్. ఎం. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానిది తిరోగమన బడ్జెట్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమన దిశగా ఉందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ అభిప్రాయ పడ్డట్లు జిల్లా కార్యదర్శి ఏ రాములు తెలిపారు. మంగళవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ అధిక స్థాయి నిరుద్యోగం, అధిక ఆహార ద్రవ్యోల్బణం రేటు, అసమానతల ఆర్థిక వాస్తవాల నేపథ్యంలో, దాని ప్రతిపాదనలు సంకోచం, తిరోగమనం. ఇది ప్రజలపై మరిన్ని కష్టాలను విధించడమే కాకుండా పెట్టుబడి, ఉపాధి కల్పన స్థాయిలను ముంచి వేస్తుందన్నారు. మూలధనాన్ని సంతృప్తి పరచడానికి, జీడీపీలో 5.8 శాతం నుంచి 4.9 శాతానికి మార్పు చేశారని తెలిపారు. ద్రవ్యోల్బణం రేటు 3 శాతం ద్వారా తగ్గించడం ద్వారా లెక్కించబడుతుందని, ఇది అధిక ఆహార ద్రవ్యో ల్బణం రేటు 9.4 శాతం మినహాయించి, వాస్తవ జీడీపీ వృద్ధిని అతిశయోక్తి చేస్తుందన్నారు. ప్రభుత్వ వ్యయాన్ని మరింతగా పెంచి, తగ్గింపులు గణనీయంగా తగ్గించబడ్డాయి. ఎరువుల సబ్సిడీని రూ. 24894 కోట్లు, ఆహార సబ్సిడీ రూ. 7082 కోట్లు జీడీపీలో విద్య ఆరోగ్యం ,గ్రామీణాభివృద్ధికి చేసే ఖర్చులు ఎక్కువ లేదా తక్కువ మారవు అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల్లో ఇప్పటికే రూ. 41,500 కోట్లు ఖర్చు చేయగా, మిగిలిన ఎనిమిది నెలలకు కేవలం రూ.44,500 కోట్లు మాత్రమే మిగిలాయి. గ్రామీణ భారతదేశంలోని లోతైన నిరుద్యోగ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఇది పూర్తిగా ఈ బడ్జెట్ సంపన్నులను మరింత సంపన్నం చేయడం, పేదలను మరింత పేదరికం చేయడం లక్ష్యంగా ఉందన్నారు. వెనుకబడిన మహబూబనగర్ జిల్లా అభివృద్ధికి పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును జాతీయ హోదా కల్పించే ఈ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలన్నారు. విద్యారంగా అభివృద్ధికి పాలమూరు యూనివర్సిటీకి నిధులు, నవోదయ పాఠశాల మంజూరు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణపై వివక్ష తేటతెల్లమైంది : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వివక్ష పక్షపాత వైఖరి అర్థమైందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ తెలంగాణ పట్ల ప్రధాన మంత్రి కి ఉన్న పక్షపాత వైఖరి ఈ బడ్జెట్ తో తేటతెల్లమైందని, తెలంగాణకు ఒక్క ప్రాజె క్టుకు కూడా చేయూత ఇవ్వలేదని, గతంలో మోడీ గారి వైఖరి చూసి నామని తెలంగాణ విషయంలో తల్లిని చంపి బిడ్డను తీసింద్రు అని ఎన్నోసార్లు వెటకారంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌ రవాన్ని, తెలంగాణ విద్యార్థుల , యువకుల బలిదానాన్ని అపహాస్యం చేసిన చరిత్ర ప్రధాన మంత్రి నరేంద్ర మోడీదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ ఒక్క తెలంగాణ ప్రాజెక్టుకు చేయూతనివ్వలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు నిధులు ఇవ్వలేదని, తెలంగాణకు విద్యాసంస్థలను ఒక్కటి కూడా ఇవ్వలేదని , పారిశ్రామిక క్యారీడాను ఇవ్వలేదని పూర్తిగా బడ్జెట్లో మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రంలో కేవలం ముగ్గురిని ఎంపీలుగా గెలిపిస్తే మరి ఎనిమిది మంది ఎంపీలను గెలిపించిన తెలంగాణ ప్రజలకు ఏం సమాధానం చెప్తారని బీజేపీ నాయకులను ప్రశ్నించారు. మేమే తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయమని అంటూ జబ్బలు దర్చుకుంటున్న బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పీఎం ముందు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ముందు మీ నోర్లు పడిపోయాయని ప్రశ్నించారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి

- జిల్లా అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో తమ మిత్రపక్షాల కు చెందిన రాష్ట్రాలకు మాత్రమే కేటాయింపులు చేసి, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మొండి చేయి చూయిచిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర శాసనసభ్యులు జీ. మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ పక్కన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అమరావతికి 16000/- వేలకోట్లు కేటాయించి, తెలంగాణ ప్రజలకు వరప్రదాయిని పాల మూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపి, తెలంగాణ ప్రజల ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళ్ల చల్లిందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సామాన్యులు తమ ఇంటిని లేదా ఫ్లాట్ ను అమ్ముకుంటే 12.5 శాతం ప్రాపర్టీ టాక్స్ కట్టమనడం శోచనీయమని, ఇది బీజేపీ దివాలా కోరుతనానికి నిదర్శనం అని పేర్కొన్నారు.

దేశ అభివృద్ధికి పెద్దపీట

- బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 48.21 లక్షల కోట్లతో ఈ బడ్జెట్ ను రూపొందించడం జరిగిందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ అన్నారు. మంగళవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ గత పదేళ్లలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ఈ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందని వ్యాఖ్యానించారు. గ్రామాలలో అభివృద్ధి, మౌళిక వసతుల నిర్మాణానికి రూ. 2.66 లక్షల కోట్లతో కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. హైదరాబాద్ - బెంగళూర్ కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని పరిగణ నలోకి తీసుకోని ఈ బడ్జెట్ ను తయ్యారు చేయడంతో దేశ ప్రజలందరూ అభినందిస్తున్నారని వ్యాఖ్యానించారు. పట్టణాభివృద్ధికి, వ్యవసాయ, మానవ వనరుల అభివృద్ధికి ఈ బడ్జెట్ అధిక ప్రాధాన్యత ఇచ్చిందని స్పష్టం చేశారు.



కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

- వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. ఈ బడ్జెట్ లో కార్పొరేట్ శక్తులను , విదేశీ పెట్టుబడి దారుల సంతృప్తి పరచడం తప్పదేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు. ఆహార ఉత్పత్తి ధరలు3.8 నుంచి 7.5శాతం కు పెరిగాయన్నారు. గత బడ్జెట్ లో ఆహార భద్రతకు 2,12 వేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్ లో 2000 వేల కోట్ల రూపాయలు తగ్గించిందన్నారు.ఈ కేటాయింపులు చూస్తే ఆహార భద్రతను పూర్తిగావిస్మరించినట్టుగా ఉందన్నారు.నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారంరైతుల ఆత్మహత్యల కంటే గ్రామీణ పేదల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నా యన్నారు. గ్రామీణ ప్రాంతంలో70 శాతంగా ఉన్న ఉపాధి కూలీలకు గత బడ్జెట్లో 86 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, ఈ సంవత్సరం కూడా 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఉపాధి హామీకిరెండు లక్షల కోట్లరూపాయలు కేటాయిం చాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల వేతనాల పెంపు, వ్యవసాయ కార్మికుల కూలీల పెంపు వంటిప్రతిపాదనలు బడ్జెట్ లో లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వృద్ధులు వితంతువులు, వికలాంగులకు రూ.96 00కోట్లు గత సంవత్సరం కేటా యించిన ప్రభుత్వం స్వల్పంగా రూ. 9,652 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. విద్య, వైద్యానికి నిధుల కేటా యింపుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కిందగత సంవత్సరం 54 వేలకోట్లు కేటాయించారని, ఖర్చు మాత్రం 32 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణకు కేంద్ర బడ్జెట్ మొండిచేయి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు




నవతెలంగాణ-కందనూలు

కేంద్ర ప్రభుత్వం మంగళ వారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలం గాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు విమర్శించారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతా రామన్ బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావనే లేదన్నారు. అదేవిధంగా రాష్ట్ర విభజనలో తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కూడా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. అదేవిధంగా పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడంలో ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుండి 8మంది ఎంపీలు ఉన్న బీజేపీ ఈ రాష్ట్రానికి బడ్జెట్లో తీవ్రని అన్యాయం జరుగుతున్న చూస్తున్నారు తప్ప, ఏమీ చేయలేని స్థితిలో ఉన్నారన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకమైందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్న ఈ బడ్జెట్‌ను మార్చాలని, తెలంగాణకు కేటాయింపులు జరగాలని, అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లాకు రైల్వేలైన్‌లో కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, జిల్లా నాయకులు గుంపల్లి అశోక్, పొదిలి రామయ్య, అంతటి కాశన్న, శ్రీనివాస్, లింగం, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్‌అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జీ. చిన్నారెడ్డి

నవతెలంగాణ - హన్వాడ



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ. చిన్నారెడ్డి ఫీల్డ్ అసి స్టెంట్లకు హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాదులో ఆయన చాంబర్లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లా డుతూ 19సంవత్సరాలుగా తాము ఉపాధి హామీలో పనిచేస్తున్నామని, త మకు ఎలాంటి ప్రమోషన్లు , పే స్కేల్ ఇవ్వడంలేదని అన్నారు. గ్రామీణ అభి. వృద్ధి శాఖలో పనిచేస్తున్న వారికి పే స్కేల్‌తో పాటు ప్రమోషన్లు ఇచ్చారని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లను పర్మినెంట్ చేస్తామని గతంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచారని అన్నారు. ఉపాధి హామీ లో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు 80శాతంకు పైగా దళితులు, బహు జనులు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారని అన్నారు. అందుకోసం పే స్కేల్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పత్తేపురం వెంకటయ్య ఫీల్డ్ అసిస్టెంట్లు నారాయణగౌడ్ , చంద్రశేఖర్ గౌడ్ , నిరంజన్ గౌడ్ , ఆనంద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోలకు కనీస వేతనం అమలు చేయాలి

నవతెలంగాణ- పాన్‌గల్

ఐకేపీ వీవోలకు కనీస వేతనం అమలు చేసి గ్రేడింగ్‌తో సంబంధం లేకుండానే వేతనాలు చెల్లించాలని ఐకేపీ వీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పాన్‌గల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఐకెపి వీవోల మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీవోలు 20 సంవత్సరాల నుంచి గ్రామాల్లో మహిళా స్వయం సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలు విజయవంతం చేస్తున్నారన్నారు. 10 సంవత్సరాలు దాటినా వీవోల బతుకులు ఏమి మారలేదన్నారు. వీవోలకు సెర్ప్ కేవలం రూ.5వేల గౌరవ వేతనం చెల్లిస్తుందన్నార. సెల్ఫ్ గ్రూపు నుంచి రూ.3వేలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది కానీ గ్రామ సంఘాలకు ఆదాయాలు లేకపోవడంతో వారి ఇవ్వలేకపోతున్నారన్నారు. ఈవోలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, అరులైన వీవోలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, జీవో నెంబర్ 58ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రాజాగౌడ్, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

• మండల వ్యవసాయాధికారి చంద్రమౌళి

నవతెలంగాణ-పెబ్బేరు



మండలంలో జూన్ 28 వ తేదీవరకు కొత్తగా పాసుబుక్కులు వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి చంద్రమౌళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1965 ఆగస్టు 14 నుంచి 2006 ఆగస్టు 14 మధ్య పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులన్నారు. పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, పట్టాదారుడి ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను రైతుబీమా ఫారానికి జతపరిచి వచ్చే నెల 5వ తేదీలోగా వ్యవసాయ విస్తరణాధికారికి అందజేయాలన్నారు. ఇప్పటికే రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్న వారి ఏమైనా సవరణలు ఉంటే ఈనెల 30 తేదీ లోపు ఏఈఓను సంప్రదించాలని పేర్కొన్నారు.

మొక్కలను తల్లితో సమానంగా చూడాలి

• ఎస్పీ రావులగిరిధర్



మొక్కనాటి నీళ్లు పోస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి

వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని తల్లితో సమానంగా సంరక్షించాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ చెట్లు లేకపోతే భవిష్యత్తులో దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలని సూచించారు. చెట్లు ఉంటే వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్న విషయాన్ని గ్రహిస్తే భవిష్యత్తు తరాలకు మనం మంచి చేసిన వాళ్లమవుతామన్నారు. ప్రతిఒక్కరూ ఈ విషయం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్, వనపర్తి డీఎస్పీ జై వెంకటేశ్వరరావు, డిసిఆర్‌బి డీఎస్పీ కృష్ణ కిషోర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని, సిసిఎస్ సిఐ రవిపాల్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, జిల్లా ఎస్‌ఐలు పోలీస్ సిబ్బంది, వనపర్తి లారీ అసోసియేషన్, ఆటో అసోసియేషన్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ధాన్యాన్ని త్వరగా అప్పగించాలి

• జిల్లా ఆదనపు కలెక్టర్ ఎం.నగేష్

నవతెలంగాణ- వనపర్తి

కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని నిర్ణీత గడువులో అప్పగించాలని అదనపు కలెక్టర్ ఎం.నగేష్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం ఐడిఒసి సమావేశ మందిరంలో జిల్లాలోని మిలర్లతో ధాన్యం అప్పగింతపై సమీక్ష నిర్వహించారు. 2022-23 సంవత్సరానికి సంబంధించి మిల్లుల వారీగా ఇవ్వాల్సిన ధాన్యం, 2023-24 సంవత్సరంలో అప్పగించాల్సిన ధాన్యంపై యజమానులతో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత గడువులోగా ధాన్యం అప్పగించాలని, అందుకు మిల్లు సామర్థ్యం మేరకు ఆడించి ధాన్యం అప్పగించాలని సూచించారు. లేకుంటే రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్‌సిఐ నిబంధనల ప్రకారం బియ్యం నాణ్యతగా ఉండాలని లేనిపక్షంలో నిరాకరించడం జరుగుతుందన్నారు. అందువల్ల నాణ్యమైన బియ్యాన్ని సిద్ధం చేసి ఎఫ్‌సిఐకి అప్పగించాలని ఆదేశించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ అకౌంటెంట్ బాలు నాయక్, జిల్లాలోని రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారుల మనస్సు మార్చండి

• అంబేద్కర్ విగ్రహానికి అఖిలపక్ష నాయకుల వినతి

నవతెలంగాణ-వనపర్తి



వినతిపత్రం సమర్పిస్తున నాయకులు

జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల మనస్సు మార్చాలంటూ మంగళవారం అఖిలపక్ష నాయకులు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వనపర్తిలోని పలు సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులకు సంవత్సరాలుగా వినతి పత్రాల ద్వారా విన్నవించుకున్నా వారు సమస్యలపై స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడాన్ని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించామని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల భవనం మరమ్మత్తులు, పాత బస్టాండ్ ఓపెన్ చేసి అక్కడున్న పూల షాపుల వారికి జీవనోపాధి కల్పిస్తూ, మిగిలిపోయిన రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని, అవినీతి అక్రమాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, మున్సిపల్, హాస్పిటల్‌కు సంబంధించిన పాత సామాన్లు అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అఖిలపక్ష ఐక్యవేదిక పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం లేదన్నారు. వర్గ విభేదాలతో అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రజా ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అలా కుదరని పక్షంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి, హైకోర్టుకు పిల్ వేస్తామని హెచ్చరించారు. అన్ని కులసం ఘాలతో సమావేశమై ఆగస్టు 15 తర్వాత ధర్నాలు, దీక్షలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, రాష్ట్ర తెలుగు యువత నాయకులు కొత్త గొల్ల శంకర్, సీపీఐ నాయకులు రమేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గౌని కాడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అవిశ్రాంతంగా సేవలందించాలి

• విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు బాలస్వామి



నవతెలంగాణ-పెబ్బేరు

సమాజానికి అవిశ్రాంత సేవలను అందించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు గంధం బాలస్వామి కోరారు. మంగళవారం పెబ్బేరులోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన విధానంలో ఆ రోజుల్లో ఆరోగ్యం క్రమశిక్షణ అలవాటు చేసుకున్నామని, ప్రస్తుత సమాజంలో అవి కరువయ్యాయని అవేదన వ్యక్తం చేశారు, సమాజాన్ని తీర్చే దిద్దేందుకు మన వంతు సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, నూతన పెన్షన్ విధానం తదితర అంశాలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు రంగారెడ్డి, బాలస్వామి, హరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవ లక్ష్యాన్ని అధిగమించాలి

• ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్
• జిల్లా, మండలస్థాయి అధికారులతో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

వన మహోత్సవంలో విరివిగా మొక్కలు నాటి లక్ష్యాన్ని అధిగమించాలని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా, మండలస్థాయి అధికారులతో వనమహోత్సవం కార్యక్రమం పురోగతిపై వెబ్ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల 39 వేల మొక్కలు నాటి వాటిని సంరక్షించడమే లక్ష్యమన్నారు. ఇందులో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 10 లక్షల మొక్కలు, ఇరిగేషన్ శాఖకు 2 లక్షలు, మిగితా మొక్కలు మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా నాటాలని నిర్దేశించామన్నారు. ఇప్పటి వరకు గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ తప్ప మిగిలిన శాఖలు లక్ష్యం చేరుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కలు నాటేందుకు వాతావరణం అనుకూలంగా ఉన్నందున వెంటనే స్థలాలు గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటికి పండ్లు, పూల మొక్కలు ఇవ్వాలని పంచాయతీరాజ్ శాఖ అధికారిని ఆదేశించారు. మొక్కలు నాటి ఆన్‌లైన్‌లోన్‌లో నమోదు చేయాలని ఇదే అంశంపై శుక్రవారం సమావేశం ఉంటుందని ఎప్పటిలోగా పూర్తి నివేదికతో రావాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

పీసీపీ యాక్ట్‌కు లోబడి పనిచేయాలి

ప్రైవేట్ ఆసుపత్రులు, డయోగ్నస్టిక్ సెంటర్లు పీసీపీ యాక్ట్ 1994 కు లోబడి పని చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి జిల్లాలో కొత్తగా ఆసుపత్రులు, ఉన్న వాటికి రెన్యూవల్ అనుమతులు మంజూరు చేసేందుకు జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. కొత్తగా 3 ప్రైవేట్ ఆసుపత్రులు, 5క్లినిక్‌లు, మిగిలినవి రెన్యూవల్‌కు మొత్తం 23 దరఖాస్తులు, కొత్తగా ఆయుష్ క్లినిక్ లో కొరకు 9 దరఖాస్తులు రాగా వాటిని నిబంధనల మేరకు సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భస్థ శిశువు స్కానింగ్ చేయడానికి పి.సి.పి యాక్టు 1994 ను పాటించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆసుపత్రుల ప్రతిపాదనలు తిరస్కరించి నిబంధనలకు లోబడి ఉన్న 15 ఆసుపత్రులకు కమిటీ ద్వారా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్రమోహన్, డా. భాస్కర్ ప్రభాత్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపిలేని వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవతెలంగాణ -వనపర్తి

వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. మున్సిపాలిటీల్లో నీరు నిల్వ ఉండే ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని, ఎత్తైన ప్రాంతాల నుంచి లోతట్టుకు వచ్చే వర్షపు నీటిని మురుగు కాలువల్లోకి మళ్ళించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మట్టిమిద్దెలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ ఆవాసలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వైద్యాధికారులు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్లన్నారు. గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అప్రమత్తంగా ఉండి ప్రజ లకు వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు.

కేంద్రానిది కక్షపూరిత వైఖరి

బడ్జెట్ కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత వైఖరి ప్రదర్శించిందని ఎమ్మెల్యే ఒక ప్రటనలో పేర్కొన్నారు. కేవలం బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకే ప్రాధాన్యత ఇచ్చిందని, ఏపీలోని పోలవరంకు నిధులు కేటాయించినప్పుడు తెలంగాణలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంలో ఎందుకు వివక్ష చూపిందని ప్రశ్నించారు. తెలంగాణపై నరేంద్ర మోది చూపించే కక్షపూరిత వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఖండిస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేవలం కుర్చీ కాపాడుకునేందుకే తయారుచేసినట్లు ఉందని, నిరుపేద ప్రజలకుఉపయోగపడేలా లేదని విమర్శించారు. బడ్జెట్ పై కేంద్రంలో నిరసన తెలిపేందుకు తెలంగాణ బీజేపీ ఎంపీలు, కాంగ్రెస్ ఎంపీలతో కలిసి రావాలని పేర్కొన్నారు. ఇలాంటి కక్షపూరిత ధోరణి ఇలాగే కొనసాగితే బిజెపి కి తెలంగాణ రాష్ట్రంలో మనుగడ లేకుండా పోతుందన్నారు.

ఆలయ ధర్మకర్తల నియామకం

గోపాల్‌పేట మండలం బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తను నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని ఎమ్మెల్యే మేఘారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ కమిటీ ధర్మకర్తలుగా పెంటారావు, మధుకర్ రావు, తిరుపతయ్య, బల్మూరి రవిగౌడ్, బందుల భాగ్యమ్మ, మూడావత్ తార్య, పానుగంటి లక్ష్మీలను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

పెండింగ్‌లో ఉన్న కార్పొరేషన్ రుణాలను చెల్లించాలి

• తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యనాయక్



జిల్లా అధికారికి వినతి పత్రం ఇస్తున్న గిరిజన సంఘం నాయకులు

నవతెలంగాణ- పాన్‌గల్

పెండింగ్‌లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ రుణాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాల్యనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్టీ కార్పొరేషన్ జిల్లా అధికారి శ్రీనివాస్‌కు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాల్యనాయక్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుంచి జిల్లాలో కార్పొరేషన్ ద్వారా 371 యూనిట్లు మంజూరు చేసినా ఇప్పట్టి వరకూ లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పించలేదన్నారు. వనపర్తి జిల్లాలో ఎస్టీ కార్పొరేషన్ రుణాలు 2021 నుంచి 24 వరకు ప్రభుత్వం పెండింగ్లో ఉంచిందన్నారు. పెండింగ్‌లో ఉన్న గిరిజన కార్పొరేషన్ రుణాలను ఇవ్వాలని సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ఎస్టీ రాష్ట్ర కమిషనర్‌కు విన్నవించినా ఫలితం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న రుణాలను వారం రోజుల్లో లబ్ధిదారులకు ఇవ్వకపోతే జిలా వ్యాప్తంగా గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్య మాలు చేస్తామని, ఆలాగే గిరిజనుల సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. జిల్లా గిరిజన శాఖ అధికారి శ్రీనివాసులు స్పందిస్తూ కార్పొరేషన్ రుణాల పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బాబునాయక్, రాములు, రవినాయక్, ధర్మానాయక్, మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



అమరచింతలో...

నవతెలంగాణ-ఆత్మకూరు



బోనంతో వస్తున్న ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్

ఆత్మకూరు పట్టణంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం పోచమ్మ బోనాల పండుగ ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనంకుండలను అలంకరించి డప్పు వాయిద్యాల మధ్య ఊరేగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్, పట్టణ ప్రముఖులు, ఆయా గ్రామాల పెద్దలు , మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో...

అమరచింత మండలంలో..

అమరచింత: మున్సిపాలిటీతో పాటు మండలంలో పోచమ్మదేవి బోనాలు ఘనంగా నిర్వహించారు. అమరచింత పట్టణంలోని శ్రీకృష్ణనగర్‌లో వెలసిన పోచమ్మ దేవి ఆలయంలో ఉదయం మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని కురువ యాదవులు, మహిళలు పెద్ద ఎత్తున బోనం కుండలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా పోచమ్మదేవి ఆలయానికి చేరుకొన్ని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పోసిరి గారి విష్ణు, కోశాధికారి తాటికొండ రమేష్, జింక రవి, వెంకటేశ్వర్‌రెడ్డి, తిరుమలేష్, గోపి, కాంగ్రెస్ పార్టీ కల్లుగీత సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కబ్రస్థాన్‌ను ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

• ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జబ్బార్

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని సర్వేనెంబర్1,2, 517లో గల పురాతన కబ్రస్థాన్‌ను ధ్వసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ. జబ్బార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సమాధుల ధ్వంసంపై వారం రోజులుగా ముస్లిం మత పెద్దలు, మైనార్టీ యువకులు ఇన్చార్జి కలెక్టర్, ఎస్పీ, స్థానిక మున్సిపల్ అధికారులకు విన్నవించారన్నారు. కలెక్టర్ సంబంధిత స్థలాన్ని సర్వే చేయించి కబ్రస్థాన్‌ను రక్షించాలని కోరారు. ఎక్కడైతే వక్ఫ్ ఆస్తులు ఉన్నాయో జిల్లా వక్ఫ్ బోర్డు అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించాలని, కబ్రస్థాన్‌స్థలం, వక్ఫ్ భూములను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదే అని ఆయన పేర్కొన్నారు. సున్నితమైన అంశాల్లో మైనార్టీ ప్రజల మనోభావాలు దెబ్బతీయకుండా, సమన్వయంతో భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

మహిళా హక్కుల సాధన కోసం ఉద్యమించాలి



మహాసభల కరపత్రాలు విడుదలచేస్తున్న ఐద్వా నాయకులు

నవతెలంగాణ-పాన్‌గల్

మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, మహిళా హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఐద్వా జిల్లా సాయ కార్యదర్శి సాయి నీల అన్నారు. పాన్‌గల్ మండలం పరిధిలోని తెల్లరాళ్లపల్లి, తెల్ల రాళ్లపల్లి తండాలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో మహిళల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. బీజేపీ పాలన లో మహిళలకు రక్షణ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రావలసిన సంక్షేమ పథకాలుతో పాటు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంలను అమలు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై వచ్చేనెల వనపర్తి జిల్లా కేంద్రంలో ఐద్వా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి దశల వారి పోరాటాలు చేస్తామన్నారు. జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు చిట్టెమ్మ, అనిత, లక్ష్మి, భారతి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాయల ఆశయాలను కొనసాగించాలి



సంతాప సభలో మాట్లాడుతున్న సూర్యం

నవతెలంగాణ-అమరచింత

సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ కేంద్ర కమిటీ సభ్యులు రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం అమరచింతలోని మార్క్స్ భవనంలో సీపీఐ (ఎమ్మెల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు అధ్యక్షతన రాయల చంద్ర శేఖర్ సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.సూర్యం మాట్లాడుతూ 50 ఏళ్లుగా విప్లవోద్యమంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసిన మహా వ్యక్తి చంద్రశేఖర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి రామచందర్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్, మండల కార్యదర్శి కె.రాజన్న, నాయకులు రాజు, గణేష్, సామేల్, కృష్ణ, కార్తీక్, కురుమన్న, భక్తి, అబ్రహం పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి

• కాంగ్రెస్ నాయకుడు మండ్ల దేవన్న నాయుడు

నవతెలంగాణ -వనపర్తి

కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపిందని కాంగ్రెస్ నాయకుడు మండ్ల దేవన్న నాయుడు ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలు తెలంగాణలో 8 పార్లమెంటు స్థానాలు గెలిచిన కూడా తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపించి తెలంగాణకు నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. నిర్మల సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైందని ప్రజల కొరకు పెట్టింది కాదని విమర్శించారు. ఎన్డీఏ కూటమిలోని ప్రధన పార్టీలను ప్రసన్నం చేసుకునేందుకే బడ్జెట్ ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-కందనూలు

పట్టణంలోని 12, 14 వార్డుల లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యురాలు కందికొండ గీత డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) బృందం 12, 14 వార్డులలో పర్యటించి సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు కనీసం మిషన్ భగీరథ మంచినీరు కూడా రావడంలేదని ప్రజలు ఉప్పు నీళ్ల తాగుతున్నారని అన్నారు డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తమయిందని దీంతో మురుగునీరు చేరుకోవడంతో దోమలు, ఈగలతో అనేక రోగాలకు గురవ్వుతున్నారన్నారు. చెరువు నీళ్లతో స్నానాలు చేయడంతో గజ్జి ఇతర రోగాలు వస్తున్నాయన్నారు. ఓపెన్ ప్లాట్లు ఎక్కువగా ఉండడంతో ఎక్కువ చేదారం ఉండడంతో పాములు వస్తున్నాయని అవి నివసించే ఇండ్లలోకి కూడా వస్తున్నాయని వాటిని మున్సిపల్ అధికారులు శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు కనీసం వార్డులలో వెంటనే పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పర్వతాలు, ఆర్.శ్రీనువాస్, అశోక్, మధు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మురుగు కాలువను అండర్ డ్రైనేజీగా నిర్మించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పట్టణంలోని 16వార్డులో ఎంపీడీవో కార్యాలయం ముందున్న ప్రధాన మురుగు కాలువను అండర్ డ్రైనేజీగా నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్య దర్శి బి.శివవర్మ డిమాండ్ చేశారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని 16వ వార్డులో సీపీఐ(ఎం) బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో గల ప్రధాన మురుగు కాలువ వలన మరీ ముఖ్యంగా వర్షాకాలం కావడంతో విషపురుగులు, దోమల బెడదతో ప్రజలకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఈ ప్రధాన మురుగు కాలువను అండర్ డ్రైనేజ్‌గా నిర్మించాలన్నారు. అదేవిధంగా కాలువ పొడవునా పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. అదేవిధంగా మంచి నీటి సరఫరా, బ్లీచింగ్ పౌడర్, దోమలకు ఫాగ్ స్ప్రే చేయాలన్నారు కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.దశరథం, కొల్లాపూర్ టౌన్ శాఖ కార్య దర్శి ఎండి.సలీం, తారాసింగ్, జల్లాపురం సురేందర్, బాలు నాయక్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులు పర్యవేక్షణ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల రిపేరు పనులను మంగళవారం స్వయంగా పర్యవేక్షించిన వైస్ చైర్మన్ మహమూదా బేగం ఖాదర్ పాషా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ప్రజలందరికీ మిషన్ భగీరథ నీళ్ల వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పారిశుధ్యం, వీధి దీపాలు, ఇతరత్రా ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తున్నమన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టబోతు న్నామని, కొల్లాపూర్ మున్సిపాలిటిని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుకుందామన్నారు. కార్యక్రమంలో వాటర్ లైన్ మెన్, వార్డు ప్రజలు ఉన్నారు.

ముదిరాజ్ కులాన్ని బీసీ-ఏలో చేర్చాలని వినతి

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో వెనుకబడిన ముదిరాజ్ కులాన్ని బీసీ డీ గ్రూపు నుంచి ఏ గ్రూప్‌లో చేర్చాలని కోరుతూ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి తహసిల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ 2014లో జరిగిన కులగననలో అత్యంత వెనుకబడిన కులం ముదిరాజ్ అని తేలిందని పేర్కొన్నారు. కులవృత్తిపై ఆధార పడి జీవిస్తున్న ముదిరాజ్ కులాన్ని వెంటనే బిసి ఏ గ్రూపులో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాలచందర్, కొల్లూరి శ్రీధర్, రామస్వామి, పుట్ట వెంకటయ్య, జంగయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం'

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్న రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో మరోసారి అన్యాయమే జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమ్ముల సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16స్థానాలు ఉన్న ఏపీ, బీహార్ రాష్ట్రాలకు ఎక్కువ నిధులు దక్కాయని, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం ఏం మేలు జరగలేదని ప్రజలు గమనించాలన్నారు. పక్క రాష్ట్రం అయిన ఏపీకి ఎక్కువ నిధులు ఇచ్చినందుకు మాకు బాధలేదు కానీ, మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడడం బాధాకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పారు కానీ, తెలంగాణ డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు. తెలంగాణకు 'గాడిద గుడ్డే' అన్న చందంగా కేటాయింపులు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోడీకి ఆదాని, అంబానీల మీద ఉన్న ప్రేమ కొత్త విభజన రాష్ట్రాలపై లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. మూడుసార్లు అధికారం చేపట్టిన మోదీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్‌లో కూడా తీరని అన్యాయం చేశారని చెప్పారు.

రెసిడెన్షియల్ క్యాంపుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-ఉప్పునుంతల

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యాసన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నియోజకవర్గానికి ఒకటి కాగా ఉప్పునుంతల మండలానికి ఒక గురుకులాల క్యాంపును మండల ముఖ్య నాయకులు ఏర్పాటు చేసేందుకు కోసం కసరత్తులో భాగంగా మంగళవారం మండలంలోని రాయిచేడు గ్రామంలో తహసిల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థల సేకరణ కోసం సర్వేర్ సత్యనారాయణతో భూ సేకరణ నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలతో గురుకులాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వేరువేరు చోట్ల కాకుండా అన్ని ఒకే దగ్గర సముదాయంగా ఉండేటట్లుగా భూ సేకరణ స్థల పరిశీలన కొరకు ఆదేశాల మేరకు గురుకులాల నిర్మాణాలను చేపట్టాలంటే సుమారు 20 ఎకరాల పైబడి స్థలం అవసరం అవుతుందని, అందుకుగాను మండలంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలం రాయిచేడు గ్రామంలో ఉండటంవల్ల అక్కడ స్థల పరిశీలన చేపట్టారు. సుమారు 24ఎకరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక సిద్ధం చేసి పంపనున్నట్లు వారు తెలిపారు. స్థల పరిశీలనలో సర్వేర్ సత్యనారాయణ, రెవెన్యూ శాఖ ఆర్ఐ రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, నరసింహారావు, శేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు తొల ఆనందు, బోడ మల్లయ్య, బాలునాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మేక మృతి

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన మిద్దెబురాన్ ఇంటిపై 11 కెవి విద్యుత్ వైర్లను తగిలి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మేక మృతి చెందింది. ఈ సందర్భంగా ఇంటి యజమాని మిద్దెబురాన్ మాట్లాడుతూ తమ ఇంటిపై నుంచి 11 కెవి విద్యుత్ లైన్ వెళ్లడంతో తరచుగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి ఇంటిపై నుంచి విద్యుత్ షాక్‌కు గురై కిందపడినట్లు తెలిపారు. మళ్లీ ఇప్పుడు కూడా ఒక మేక మిద్దె పైకి ఎక్కి విద్యుత్ షాక్‌కు గురైందని తెలిపారు. తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఈ 11కెవి విద్యుత్ వైర్లను తొలగించి వేరే లైన్ నుంచి విద్యుత్ వైర్లను తీసుకోవాలని ఆయన కోరారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణ సమీపంలోని వ్యవసాయ పొలంలో పేకాట స్థావరంపై స్థానిక పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. పక్కా సమాచారం మేరకు పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించగా పేకాట ఆడుతూ నలుగురు దొరికినట్లు ఆయన తెలిపారు. పట్టణానికి చెందిన మొగులాలి, మధు, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వారి వద్ద నుంచి 20వేల 220 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్



నవతెలంగాణ-అచ్చంపేట

రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందాని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ అన్నారు. లింగాల మండలం అంబటిపల్లి గ్రామంలో రుణమాఫీ లక్ష లోపు మాఫీ అయిన లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం మొదటి దశ లక్ష లోపు మాఫీ అయ్యిందని, రైతులు రుణమాఫీపై సందేహాలకు, ఫిర్యాదులు ఇవ్వడానికి మండల కేంద్రంలో సహాయక కేంద్రం, రైతు వేదిక లింగాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయానికి వెళ్లి సందర్శించారు. రుణమాఫీ అయిన రైతులకు మళ్ళీ పంట రుణాలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి, విస్తరణ అధికారి శివనందు, రైతులు ఉన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-బిజినేపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సంతబజార్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి ఐదో తరగతి విద్యార్థుల గణితంలో తీసివేతలు, బాగాహారం సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకొని ఉపాధ్యాయుల హాజరు గురించి వాకబు చేశారు. తరగతి గదులను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న బోధనా తీరును పరిశీలించారు. ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాకుండా విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, ఏకాగ్రతతో చక్కగా చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. విద్యార్థుల సామర్థ్యాలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలోని అన్ని గదుల ను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా రూ.9.5 లక్షలతో పాఠశాలకు కావాల్సిన నిర్మాణ పనులు, రిపేర్లను పూర్తి చేయాలన్నారు. అనంతరం మండలంలోని మంగనూరు శివారు ప్రాంతమైన చేగుంట స్టేజి దగ్గర నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన సర్వే నెంబర్ 801లో ఉన్న ఆదర్శ పాఠశాల నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని పరిశీలించారు. నియోజకవర్గ పరిధికి చెందిన ఇంటిగ్రేటెడ్ ఆదర్శ పాఠశాల నిర్మాణానికి 20 ఎకరాల స్థలం కావాలని, సువిశాలమైన క్రీడా ప్రాంగణం, తరగతి గదులు, ఉపాధ్యాయుల వసతి గృహాలు నిర్మాణాలతో విశాల ప్రాంగణం ఉండేలా చూడాలని తహసీల్దార్ ఆదేశించారు. నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ ఆదర్శ పాఠశాలకు అనువైన స్థలాన్ని పరిశీలించాలని ఆర్డీవోను ఫోన్ ద్వారా ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి రమాదేవి, బిజినపల్లి తహసిల్దార్ శ్రీరాములు, మండల అభివృద్ధి అధికారి జి.కథలప్ప, ఎంపీఓ రాముల నాయక్, ఈఈపిఆర్ ఉన్నారు.

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : కలెక్టర్



తిమ్మాజిపేట : కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రజా పాలన దరఖాస్తులదారులు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్ పొందేందుకు లబ్ధిదారుల దరఖాస్తుల సవరణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తులలో తప్పులు దొర్లిన అర్హులైన లబ్ధిదారులను అసౌకర్యాలకు గురి చేయకుండా తప్పులను సరిచేసి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన సవరణ కేంద్రం వద్ద లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలకు పరిష్కారం కాకుంటే నేరుగా తనను కలవచ్చని కలెక్టర్ లబ్ధిదారులకు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీడీవోను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు 200 మంది రైతులకు రుణమాఫీ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు బ్యాంక్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసిల్దారును ఆదేశించారు. ఇప్పటివరకు పరిష్కరించిన ధరణి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జెకే మోహన్, ఎంపీడీవో లక్ష్మీదేవి, మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని డబల్ బెడ్‌రూమ్ ఇండ్లలో సమ స్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశనాయక్, మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు సీపీఐ(ఎం) పార్టీ సర్వే నిర్వహిం చారు. అందులో భాగంగానే మంగళవారం పట్టణం లోని డబ్బులు బెడ్‌రూమ్ కాలనీలో పర్యటించారు. డబల్ బెడ్ రూమ్ కాలనీలలో ఏ, బీ, సీ, డీ, ఇ, ఎఫ్ బ్లాకులలో మరుగు దొడ్లు అసంపూర్తిగా వదిలేశారు. మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. స్తంభాలకు లైట్లు లేకపోవడంతో రాత్రి వేళలో ఇండ్లలోకి పాము లు వస్తున్నాయని కాలనీవాసులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ప్రధాన రహదారి నుంచి సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీ గా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పట్టాలు ఉన్న పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 152 ఇండ్లకు ఒకటే బోరు ఉండడం వలన మంచినీళ్లకు చాలా ఇబ్బందులు పడుతున్నారనీ బృందం దృష్టికి తీసుకొ చ్చినట్లు వారు తెలిపారు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. రాజీవ్ నగర్ కాలనీలో పెట్రోల్ బంకు మెయిన్ రోడ్డు నుంచి కాలనీకి బీటీ రోడ్డు వేయాలని కాలనీవాసులు కోరారు. పరిసరాలలో ముళ్ళ పొదలను తొలగించాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈనెల 29న ఆర్డిఓ ఆఫీస్ ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ.నిర్మల , కాలనీవాసులు పెంటమ్మ, కాశమ్మ, కలమ్మ సురేష్, ఆరిఫ్, నాని, బి.సాయి కుమార్, వి.ప్రసాద్, ఎండి.గౌస్, ఎండి.ఇమ్రాన్, ఎం.అనిల్ పాల్గొన్నారు.

వేమూరు శ్రీనివాస్‌పై చర్య తీసుకోవాలని కేవీపీఎస్ ధర్నా

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆవులోనికుంట భూమిని కబ్జా చేసిన వేముల శ్రీనివాస్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేముల శ్రీనివాస్ బలవంతంగా దళిత గిరిజన భూములను ఆక్రమించుకొని చెరువును ఆక్రమించి అలుగును తొలగించాడన్నారు. సర్వేనెంబర్ 381లో ఆరెకరాల భూమిని కుంటను చుట్టూ కంచ ఏర్పాటు చేసి నీళ్ల లేకుండా కలుగును తొలగించారన్నారు. దాదాపు 200 ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ఉన్న 500 బోర్లను ఎండిపోయాయన్నారు. తక్షణమే ఆవులోని కుంట అలుగును తొలగించిన వేముల శ్రీనివాస్‌తో నిర్మాణం చేపట్టాలని చుట్టుముట్టు కంచెను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి ప్రజలందరికీ ఉపయోగపడే ఆవులోని కుంట చెరువును కాపాడాలని పశువులు గొర్లు, మేకలు జీవరాసులకు నీళ్ల నిలిచే విధంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు వి.పర్వతాలు, ఆర్.శ్రీనివాస్, అశోక్, చిన్నకుర్మ శ్రీనివాస్, రత్నయ్య, సుబ్బయ్య, శేఖర్, రమేష్, రాములు, కుమార్, బంగారయ్య శాంతయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు



గోపులాపురంలో సమస్యలను పరిష్కరించండి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల పరిధిలోని గోపులాపురం గ్రామంలో మంగళవారం సీపీఐ(ఎం) బృందం కాలనీలను తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం గోపులాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి స్వర్ణలతకు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో 3, 4 వార్డులో కరెంటు సమస్య తీవ్రంగా ఉందని సరిపడా స్తంభాలు లేక రాత్రిపూట వీధిలైట్లు వెలగడం లేదని వారన్నారు. గ్రామం మధ్యలో ఉన్న ఆర్ అండ్ బీ రోడ్డు చాలా దారుణంగా ఉందని ఆ రోడ్డుపై వెళ్లే ప్రజలు ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అట్లాగే మంచి నీటి ట్యాంక్ కడగడం లేదని బ్లీచింగ్ పౌడర్ వేసి కడగాలని అట్లాగే బాత్రూంలో నుంచి వచ్చే నీరు లీకేజీ అయి మంచినీటి పైపుల ద్వారా వచ్చేటి నీరు కలుషితం అవుతుందని వారన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తూ ఉందని దీనివలన దోమలు వృద్ధి చెంది రోగాలు వచ్చే అవకాశం ఉందని వారన్నారు. అలాగే గ్రామంలో రేషన్ కార్డులు లేని కుటుంబాలు చాలా ఉన్నాయని వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనిలో రెండు నెలల క్రితం పని చేస్తే నేటికీ డబ్బులు రావడం లేదని తక్షణమే ఉపాధి పెండింగ్ కూలి డబ్బులను చెల్లించాలన్నారు. గ్రామంలో ఆర్ అండ్ బీ రోడ్డు సరిగా లేక మొత్తం గుంతల మయంగా మారిందని ఆర్ అండ్ బీ రోడ్డును కొత్తగా నిర్మాణం చేపట్టాలన్నారు. ఊరు చివరగా దూరంగా ఉండాల్సిన డంపింగ్ యార్డ్ ప్రజల మధ్య ఇళ్లకు దగ్గరగా ఉండడం వలన తీవ్రమైన ఇబ్బందులు, భరించలేనంత వాసన వస్తుందని ఈ డంపింగ్ యార్డ్‌ల వలన దోమలు పొగ ఇళ్లను చుట్టేస్తుందని తక్షణమే ఇక్కడి నుంచి డంపింగ్ యార్డ్‌ను ఊరికి చివరగా దూరంగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నూతనంగా పెన్షన్ హక్కుదరులకు అందరికీ పెన్షన్ అందించాలని మట్టిమిద్దెల్లో ఉన్న వారికి ఇల్లు లేని వారికి తక్షణమే ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, బండారు శ్రీనివాసులు, సుధాకర్, లక్ష్మయ్య, మంగమ్మ పుల్లమ్మ, వెంకటమ్మ, ఈశ్వరమ్మ, సుధాకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని మండల ఎస్సై లెనిన్ అన్నారు. మంగళవారం మండల పరిధి లోని వెల్టూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటిం చారు. పూరీ గుడిసెలు, మట్టి మిద్దెలను సందర్శించి అందులో ఉంటున్న కుటుంబాలను వారి ఇబ్బంది లను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా గుడిసెలు,మట్టి మిద్దెలలో ఉండరాదని అవసరమైతే గ్రామంలో ప్రభుత్వ భవనంలో ఉండాలని సూచించారు. గ్రామంలో ఉన్న నాయకులకు సూచిస్తూ ఇండ్లు లేని పేదలను గుర్తించి ఇలాంటి వారికి ముందుగా ఇండ్లు వచ్చేలా చొరవతీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో ఎలాంటి అసంఘ టిత కార్యక్రమాలు జరగకుండా సామాజిక బాధ్యత కల్గిన నాయకులు, యువకులు చొరవ తీసుకోవాలని గ్రామంలో యువకులు ఎక్కడ డ్రగ్స్ కానీ గంజాయి కానీ తీసుకోకుండా చూడాలని ఒకవేళ అనుమానం ఉంటే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుండె మోని లింగమయ్య, వేణుగోపాల్ రెడ్డి, నాయకులు గుద్దటి బాలరాజు, జైపాల్ రెడ్డి, సమ్మదు, బాలయ్య జహంగీర్, శంకర్ గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పాత ఇండ్లలో ఎవరు నివసించవద్దు : ఎస్సై

తిమ్మాజిపేట : కురుస్తున్న వర్షాల కారణంగా ఎవరు కూడా పాత ఇండ్లలో నివసించరాదని పోలీ సులు ప్రజలకు సూచించారు. మంగళవారం నేరెళ్ల పల్లి గ్రామంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ, ఎస్సై ఆదేశాల మేరకు, పోలీస్ సిబ్బంది ప్రజలు జాగ్రత్తగా ఉండాలని దప్పు వేయించారు. అల్పపీడనం కారణం గా గత వారం రోజులగా కురుస్తున్న వర్షాల కారణం గా ఎవ్వరూ కూడా పాత ఇండ్లు, రేకుల ఇండ్లు లలో నివసించరాదని హెచ్చరించారు. అలాగే విద్యుత్ స్తంభాలు వైర్లను తాకకూడదని తెలిపారు. పారు తున్న వాగులు వంకల వద్ద దాటే ప్రయత్నం చేయ రాదని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ ట్రిప్లీ హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ, వెంకటయ్య, కానిస్టేబుల్ శ్రీనివాస్ నాయక్, బాలస్వామి ఉన్నారు.



విద్య రంగ సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండీ.సయ్యద్



నవతెలంగాణ-అచ్చంపేట

విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాల ర్షిప్‌లకు సంబంధించిన నిధులు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండీ.సయ్యద్ డిమాండ్ చేశారు. కళాశాలలో సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం పట్టణంలోని వివిధ కళాశాలలో సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచిన నేటి వరకు పెండింగ్ స్కాల ర్షిప్‌లు విడుదల చేయలేదన్నారు. ఎస్ఎఫ్ఐ యొక్క లక్ష్యం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో ముందుకు వెళ్తుందని, అనేక సమస్యల సాధ నకై ఎస్ఎఫ్ఐ పోరాడుతుం దన్నారు. కళాశాలలో ఎస్ఎఫ్ఐ కళాశాలల కమిటీ లు ఎన్నుకున్నారు. కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండీ.సుల్తాన్, అఖిల్, ఉదయ్, కిరణ్, చరణ్, రజనీకాంత్, రేఖ, అమృత పాల్గొన్నారు.

రైతులు భీమా కోసం నమోదు చేసుకోవాలి

- ఏవో డి.సంజీవ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి

మండలంలో ఇప్పటి వరకు రైతు భీమాను నమోదు చేసుకోని రైతులు, ఇటీవల కొత్తగా భూములు రిజిస్ట్రేషన్ చేసుకుని పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భీమాను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.సందీప్ కుమార్ రెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలో ఇప్పటివరకు రైతు భీమా చేసుకోని రైతులు 2,354 మంది ఉన్నారని, ఆగస్టు 5 వరకు రైతు భీమా చేసుకొనుటకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో నమోదు చేసుకున్న రైతులు ఏవైనా వివరాలు సరిచూసుకోవడానికి లేదా నామిని మార్చుకోవడానికి ఈనెల 30 వరకు అవకాశం ఉందని తెలిపారు. భీమా చేసుకోవడం వలన రైతు మరణించినట్లయితే బాధిత కుటుంబ నామినీకి రూ.50లక్షల వస్తాయని తెలిపారు. భీమా చేసుకొనుటకు రైతు భీమా దరఖాస్తు ఫారం, కొత్త పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు ఒకవేళ నామిని 18ఏండ్ల కంటే తక్కువ ఉంటే సంరక్షకుల ఆధార్ కార్డు జిరాక్స్ జత పరచాలన్నారు. ఆధార్ కార్డ్ ప్రకారం రైతుకు 18ఏండ్ల నుండి 59ఏడ్లు ఉండాలన్నారు. రైతులకు సంబంధించిన భీమ ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రైతు నామినేషన్ ఫారం మీద సంతకం చేసి స్వయంగా వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని తెలిపారు.

'పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి'

నవతెలంగాణ- వంగూరు

రంగాపూర్ దేవుని తండాలో ప్రభుత్వం ఇళ్ల స్థలాల కొరకై కేటాయించిన రెండు ఎకరాల భూమిని, దేవుని తండా పేదలకు వెంటనే పంపిణీ చేయాలనీ సీపీఐ(ఎం) తరపున జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు డిమాండ్ చేశారు. వంగూరు మండలం, రంగాపూర్, దేవుని తాండలో ఇండ్ల స్థలాల కొరకై 1993లో ప్రభుత్వం రెండు ఎకరాల భూమిని కేటాయించింది. ఈ భూమిలో నేటికి కూడా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయటం ఏంటని ప్రశ్నించారు.

నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పేదలకు ఇళ్ల స్థలానికి కేటాయించి అందులోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి దేవుని తండాలో ఉన్న పేదల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.బాలస్వామి, దేవుని తండా పేదలు లక్ష్మణ్ నాయక్, సురేందర్, పులియా, భారతి, తిరుపతి, మెగావత్ లక్ష్మణ్, కేతావత చంటి తదితరులు పాల్గొన్నారు.





పొలాలకు చెరువు నీళ్లు విడుదల

నవ తెలంగాణ - ఊట్కూర్

ఇటీవల కురిసిన వర్షానికి మండల పరిధిలోని పెద్ద జట్రం గ్రామ చెరువులో వర్షంనీరు ఎక్కువ చేరడంతో మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్ కథలప్ప, మాజీ ఎంపీటీసీ కిరణ్ చెరువులో ఉన్న నీటిని తూమ్ ద్వారా విడుదల చేశారు. చెరువు ఆయకట్ట కింద 150 ఎకరాలు భూమి ఉందని చెరువు నీరు ద్వారా సాగుతుందని వారు వాటిని దృష్టిలో ఉంచుకొని చెరువు నీరు విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు ఆయకట్టదారుల రైతులు పాల్గొన్నారు

'ట్రాఫిక్ రూల్స్ పాటించాలి'



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వీర సావర్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనా లకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపిస్తామన్నారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువ ఉంది. కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధన లు పాటించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహ నాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదని తెలిపారు.

టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు

ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు నరేష్, గోవింద్ రెడ్డి, వాహనదారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట డిపో, కోస్గి డిపోకు సంబంధించి జూన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీవో హాజరై మాట్లాడుతూ సంస్థలో మహాలక్ష్మి స్కీం అమలు జరిగిన తర్వాత సంస్థకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగినందున పురుష ప్రయాణికులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. డీఎం లక్ష్మీసుధా మాట్లాడుతూ లక్షే లక్ష్యంలో పొందు పరచిన సర్వీస్ టార్గెట్‌లను అచ్చువ్ చేయాలని కోరారు. ఆర్టీవో ప్రగతి చక్రం అవార్డులు లక్షే లక్ష్యంలో భాగంగా జరిగిన ఆట పోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. లక్ష్య లక్ష్యంలో భాగంగా ఏప్రిల్ మే, జూన్ నెలలలో టార్గెట్ క్యాష్ తెచ్చిన డ్రైవర్లకు, కండక్టర్లకు క్యాష్ అవార్డ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో చంద్రనాయక్, ఎంఎఫ్, శ్రీశైలమ్మ, ట్రాఫిక్, మెకానికల్, ఆఫీస్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

రాయల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - నారాయణపేట

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర నాయకులు రాయల చంద్రశేఖర్ 50ఏళ్ల విప్లవ జీవితం ఎంతో గొప్పది. ఎంతోమంది విప్లవ ఉద్యమ నాయకులకు ఆదర్శమని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ సంతాప సభ వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ, జిల్లా కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ 50ఏళ్ల విప్లవ జీవితం ఎంతో గొప్పది, ఆచరణీయమైనది.అనుసరణీయమైనది. పార్టీకి కట్టుబడి నిబద్ధతగా పనిచేసిన గొప్ప విప్లవకారుడు.రాజకీయంగా సిద్ధాంత పరంగా సరి అయిన ప్రజాపంథా కోసం నిలబడ్డ వ్యక్తి. 50 ఏళ్ల పాటు ఎన్నో ఆటుపోట్లను దాడులను విమర్శలను వేధింపులను ఎదుర్కొని తట్టుకొని ధైర్యంగా నిలబడిన చంద్రశేఖర్ మరణించడం విషాదకరం. విప్లవోద్యమ నిర్మాణం కోసం రహస్య జీవితానికి సైతం వెళ్లి సత్తుపల్లి మణుగూరు అశ్వాపురం ప్రాంతాల్లో ప్రతిఘటన దళాలలో పనిచేయడం కూడా జరిగింది. ఎమర్జెన్సీ అనంతరం లీగల్ గా ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ జిల్లాలో వీరి కుటుంబం మొత్తం విప్లవోద్యమంతో తెలంగాణ సాయుధ పోరాటంతో పెనవేసుకొని ఉన్నది. ఆయన జీవితం మజిలీలో క్రమశిక్షణతో సాగిన కృషిని ఆయన ఆశయ సాధన కోసం ఆ విప్లవ కమ్యూనిస్టు నాయకుడికి నివాళులు అర్పిస్తూ జూలై 19 నుంచి 25 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంతాప సభలు నిర్వ హించాలని రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈనెల 25న నారాయణపేట జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా పార్టీ కార్యాల యంలో నిర్వహించే రాయల చంద్రశేఖర్ సంతాప సభ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జూలై 28న ఖమ్మం జిల్లాలో రాష్ట్ర స్థాయి సంతాప సభకు రాష్ట్ర వ్యాప్తంగా విప్లవ శ్రేణులంతా కదలి వచ్చి సంతాప సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు కె.కాశీనాథ్, బి.యాదగిరి, కాలేశ్వర్, సలీం, విజయలక్ష్మి, రాము, డివిజన్ నాయకులు నరసింహ, సాయికుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్, బాలా గంగాధర్ జయంతి

నవతెలంగాణ- మక్తల్

మండలంలోని ఆజాద్‌నగర్ చౌరస్తాలో ఆజాద్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్, బాలా గంగాధర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల దోపిడీకి, అన్యాయానికి, దౌర్జన్యానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని నిర్వహించిన చంద్రశేఖర్ ఆజాద్ ధైర్య సాహసాలను నేటి యువతరం అలవరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆజాద్‌నగర్ చౌరస్తాలో చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సూర్య ఆంజనేయులు, చంద్రశేఖర్, కురుమయ్య యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలించిన శిక్షణ కలెక్టర్ గరీమా నూరుల్లా

నవతెలంగాణ - మక్తల్



మంగళవారం శిక్షణ కలెక్టరు గరీమా నూరుల్లా ఐఏఎస్ మక్తల్ మండలంను సందర్శించినారు. మండలంలో అమలవుతున్న పథకాల గురించి యంపీడీవో, యంపీఓలతో చర్చించినారు. అనంతరం మక్తల్ మండల పరిధిలోని టేకుల పల్లి, జక్లేర్, గుడిగండ్ల గ్రామ పంచాయతీలను సందర్శించి, గ్రామ పంచాయతీలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి, మొక్కలు నాటారు. అనంతరం గుడిగండ్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంను సందర్శించి రోగులకు అందుతున్న వైద్యమును గురించి డాక్టర్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యంపీడీవో గోవిందరావు, యంపీఓ రహమతుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ ప్రక్రియను పరిశీలించిన : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట



రుణమాఫీ ప్రక్రియ తీరును కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కేంద్రంలో రైతు రుణమాఫీ పథకం తీరును పర్యవేక్షించారు. దామరగిద్ద మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లి రుణమాఫీ ప్రక్రియను ఎలా చేస్తున్నారని బ్యాంకు సిబ్బందిని, వ్యవసాయ శాఖ సిబ్బందిని కలెక్టర్ విచారించారు. రైతులకు ఏ విధంగా రుణ మాఫీ ప్రక్రియ నిర్వహిస్తున్నారని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండ నగదు ఏ విధంగా వారికి అందిస్తున్నారని పరిశీలించారు. సకాలంలో పంట రుణాలు రెన్యువల్ జరుగుతున్నాయా? లేదా రైతులు ఏమైనా ఇబ్బందికి గురవుతున్నారా? అని బ్యాంక్ అధికారులను, వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి వచ్చే గ్రీవెన్స్‌ను ఏ విధంగా పరిశీలిస్తున్నారని కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు రుణమాఫీ లబ్దిదారులు ఎంతమంది, బ్యాంకు లోన్ వివరాలు ఎన్ని రెన్యువల్స్ జరిగాయనే విషయాలను బ్యాంకు మేనేజర్ కలెక్టర్‌కు వివరించారు.

అక్కడికి వచ్చిన రుణ మాఫీ లబ్దిదారుల (రైతుల)తో కలెక్టర్ మాట్లాడారు. కొంత మంది రైతుల స్టేటస్‌ను రుణమాఫీ పోర్టల్‌లో ఆధార్ స్టేటస్ ద్వారా విచారణ చేసి వారికి నగదు ఏ దశలో వస్తుం దని కూడా రైతులకు ఆమె వివరించారు. రైతులందరూ బ్యాంకు, వ్యవసాయ శాఖ సిబ్బందికి సహకరించి రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడానికి సహకరించాలని రైతులను కోరారు. గ్రీవెన్స్ ఎప్పటికప్పుడు పూర్తి చేసి రైతుల సందేహాలను నివృత్తి చేయాలని అందరిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా బ్యాంక్ ఎల్‌డీఎం విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్, ఏఈఓ శివ జ్యోతి, స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని వినతి



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆర్డిఓ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కన్వర్ గోవిందమ్మ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మట్లాడుతూ పేట జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రి రోజు 500 నుండి 600 వరకు అవుట్ పేషెంట్స్ వచ్చిపోతుంటారని 250 బెడ్స్‌తో కూడుకున్న ఆస్పత్రిలో కేవలం ఐదారు మంది డాక్టర్లతోనే నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే వారందరూ కూడా బడుగు బలహీన వర్గాల వారేనని ఆర్థికంగా చితికి పోయినవారేనని వారికి సరైన వైద్య సాయం అందించలేని దుస్థితి దాపురించిందన్నారు. ఆస్పత్రిలో ప్రజా సంఘాల నాయకులు బృందం అధ్వర్యంలో మంగళవారం సర్వే నిర్వహించారు.

37 రకాల మందులు మాత్రమే ప్రభుత్వం సరఫరా చేస్తుందని మిగిలిన 10 నుండి 15 మందులు బయటకు రాయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. 300 పడకల చిన్నపిల్లల ఆస్పత్రిలో ఒక్క చిన్నపిల్లల డాక్టర్ లేకపోవడం ఆందోళనకరమన్నారు. చిన్న పిల్లల ఆస్పత్రిలో డ్రైనేజీ వ్యవస్థ చెడిపోవడం వలన అక్కడు న్న పేషెంట్స్‌కు బంధువులకు మురుగునీటి దుర్వాసనతో ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఆస్పత్రిలో అపరి శుభ్రత వలన ఎలుకలు దోమలు వస్తున్నాయని తెలిపారు. ఎక్రే, మిషన్ ఆక్సిజన్ ప్లాంటు చెడిపోయి నెలరోజులు గడు స్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు. 100 పడకల ఏరియా ఆస్పత్రి నుంచీ 250 జిల్లా జనరల్ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడం తప్ప ఆ స్థాయిలో కనీస సౌక ర్యాలు కల్పించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారి స్పందించి సత్వరమైన చర్యలు చేపట్టాలని నారా యణపేట ఆర్డీవో కార్యాలయంలోని తహసిల్దార్ మల్లికార్జున రావుకు వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, వ్యవసాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, వెంకటప్ప, మహిళా సంఘం జిల్లా నాయకులు సమ్రీనా, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, కనకప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

నవ తెలంగాణ - నారాయణపేట



వికలాంగులను కించపరచిన ఐఏఎస్ స్మిత సభర్వాల్‌ను అనర్హురాలిగ ప్రకటించాలని, తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, ఎన్‌పీఆర్‌డీ నారాయణపేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా అధ్యక్షులు కే.కాశప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ వికలాంగులను కించపరచే విధంగా జులై 21న ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టినారన్నారు. ఆమె పెట్టిన పోస్ట్ ఐక్య రాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రం మరియు 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టంలో పేర్కొన్న సమానత్వం వికలాంగుల పట్ల వివక్షతకు పూర్తి భిన్నమైందని పేర్కొన్నారు. వికలాంగులను కించపరిచే ఉద్దేశంతో బహిరంగంగా ఉద్దేశపూర్వకంగా అవమానిం చడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వికలాంగు లను అగౌరవపరిచేందుకు ప్రయత్నం చేశారు. 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం సెక్షన్ 34 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగుల కొరకు ప్రత్యేకంగా వైకాల్యాన్ని బట్టి రిజర్వ్ పోస్టులు గుర్తించి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని స్పష్టంగా ఉన్న విషయం ఆమెకు తెలియదా అని ప్రశ్నించారు. 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం సెక్షన్ 92(ఏ), (బి), (ఈ)ల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో వికలాంగులకు ఉన్న అవకాశాలను తగ్గించే విధంగా మాట్లాడడం సరైంది కాదన్నారు. ట్రెయిన్‌లో నుంచి దొంగలు తోసేస్తే ఒక కాలును పోగొట్టుకుని, వెన్నెముక గాయాలకు గురైన అరుణిమా సిన్హా ఎవరెస్ట్ ఎక్కిందని, ఎవరెస్టును అధిరోహించిన ప్రపంచంలోనే తొలి ఫిమేల్ యాంప్యుటీగా ఘనత సాధించింది. వికలాంగురాలె కదా అని అన్నారు. యాక్సిడెంట్‌లో ఒక కాలును పోగొట్టుకున్న సుధా చంద్రన్ భరతనాట్యంలో మేటిగా నిలిచారన్నారు. స్పైన్ ట్యూమర్ వల్ల నడుము కింది భాగం కదలికలు కోల్పోయినా పట్టుదలతో పారాలంపిక్స్‌లో పాల్గొని దేశానికి మెడల్ తెచ్చిన పారాలంపియన్లో సత్తా చాటిన దీపా మాలిక్ వికలాంగురాలేనన్నారు. స్కోలియోసిస్ సమస్య బారిన పడిన ఇరా సింఘాల్ 2014 సివిల్స్ టాపర్‌గా నిలిచినరని తెలిపారు. వీళ్ళందరి సామర్థ్యం ముందు సకలాంగులకు ఉన్న సామర్థ్యం ఎంత అని ప్రశ్నించారు. వైకాల్యం కలిగిన డాక్టర్స్ మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడే హక్కు మీకు ఎవ్వరు ఇచ్చారని ప్రశ్నించారు. స్మిత సభర్వాల్ వికలాంగులను కించపరిఛా ననే ఆవేదన లేకుండా తన వ్యాఖ్యలను సమర్థించుకోవడం సిగ్గుచేటని అన్నారు.స్మిత సభర్వాల్ తన వైఖరి మార్చుకోవాలని లేని యెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందాన్నారు. వికలాంగులను కించపరిచే విదంగా ఎవ్వరు మాట్లాడిన నేరమణి అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు కే.కాశప్ప, నారాయణపేట జిల్లా నాయకులు సత్యనారాయణ రెడ్డి, బసవరాజ్ మండల అధ్యక్షులు కథలు ప్రధాన కార్యదర్శి హనుమంత్ రెడ్డి, సంజు కుమార్, నరేష్ పాల్గొన్నారు.

మహిళ చట్టాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - కోస్గి

సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా చట్టాలపై అవగాహన ఉండాలని షీ టీమ్ పోలీసులు సమీనా, బాలరాజు అన్నారు. నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్లో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే అవగాహనను చేపడుతున్నామన్నారు. యుక్త వయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్య వివాహలను ప్రోత్సహించరాదని అలాంటి వారు ఎవరైనా ఉంటే షీ టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొన బడతాయని తెలిపారు. విద్యార్థులు సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పని చేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398కి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930, 108, 100, 112లకు ఫోన్ చేసి పోలీసు, ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సన్మానం



మక్తల్ : మండల పరిధిలోని గుల్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గతంలో పని చేసినటువంటి ఉపాధ్యాయులు బి.సృజన, యన్.రాంగోపాల్‌కి గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సన్మాన సమ్మేళనం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత విద్యనభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ యల్.పల్లవి, మాజీ సర్పంచ్ కళావతి,మాజీ ఉపసర్పంచ్ లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు చంద్రకళ, ఆశా కార్యకర్త సుజాత, వార్డు మెంబర్లు ఉన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ - మక్తల్



మక్తల్ భావాసర్ సమాజ్ తరపున 44వ ఆషాడ వనమోత్సవ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భవసార్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ జైతనె పాల్గొన్నారు. ఈ బోనాల పండుగకి భావాసర్ సమాజ్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం నుండి భవాని మాత దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. భవాని మాత దేవాలయంలో తెల్లవారు జామున 6గంటలకు అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో బోనాలు ఎత్తుకొని మక్తల్ పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఈ సందర్భంగా మక్తల్ భావాసర్ క్షత్రియ సమాజ్ ప్రెసిడెంట్ బొడికే సత్యనారాయణ మాట్లాడుతూ ఈ బోనాల ఉత్సవం మా పూర్వీకులు గత 44 సంవత్సరాలుగా చేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఆషాడం మాసంలో పౌర్ణమి తర్వాత మొదటి మంగళవారం నాడు ఉదయము ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఈ శోభాయాత్రలో భాగంగా భవాని మాత విగ్రహానికి ప్రత్యేక పూజ చేసి మక్తల్ పురవీధుల గుండా శోభయాత్ర శాంతి యుతంగా నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాల నుండి భావసర్ క్షత్రియ సమాజ్ ఆషాడ మాసంలో భవానీ మాతలకు ప్రత్యేక ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. రంగరేజ్ (దర్జీ)గా పిలువబడే మేము ఎంతో వెనుకబడి ఉన్నామని, తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మా కులస్తులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఇప్పటికన్నా మమ్మల్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. అలాగే మాజీ గౌరవధ్యక్షులు బొడికే రామకృష్ణ రావు మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కోరుతూ మక్తల్ పట్టణంలోని దాదాపు 100 ఇళ్ల ఉన్న మేము వాటిలో చాలామంది పేదవాళ్లు ఉండడం వలన అలాగే చాలామంది ఇప్పటికి కూడా కులవృత్తిని చేసుకుంటూ జీవనోపాధి చేస్తున్నారు. కాబట్టి ఆ కుటుంబాలని గుర్తించి కుట్టు మిషన్లు పంపిణీ చేయాలంటూ కోరారు. అలాగే చాలా మంది కూడా ఇల్లు లేకపోవడంతో చాలామంది కుటుంబ సభ్యులు కిరాయి ఇళ్లలో మట్టి ఇంటిలో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. అలాంటి కుటుంబాలను గుర్తించి వాళ్లకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ జైతనె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భావాసర్ కుటుంబాలు లక్షల మంది పేదవాలుగా ఇప్పటికి కూడా జీవిస్తున్నారు. వాళ్లను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి బావసార్ క్షత్రియ సమాజ్ సెక్రటరీ రంగ్దల్ జీవన్ రావు కోశాధికారి నౌలే ఆనంద్, వైస్ ప్రెసిడెంట్‌గా క్షీర సాగర్, నారాయణరావు, బోడికే శివాజీ రావు, జాయింట్ సెక్రెటరీగా పట్కే శోభన్ బాబు, సులకే నరసింహారావు, యువ పరిషత్ బోడికే అంబదాస్ రావు, నీంకర్ శ్రీనివాస రావు, మహేంద్రకార్ రాజేష్, బోడికే దామోధర్, మహేంద్రకార్, అక్షయ్, బోడికే రాహుల్, చౌద్రి రాము పాల్గొన్నారు అలాగే మహిళా కమిటీ ప్రెసిడెంట్ నౌలే రంజన, వైస్ ప్రెసిడెంట్‌గా మహేంద్రకార్ విజయ లక్ష్మి, సెక్రటరీగా నౌలే అనసూయ, జాయింట్ సెక్రెటరీగా నింకార్ మాధురి, కోశాధికారిగా బోడికే సరిత, బోడికే రేణుక బాయి, డగే విజయలక్ష్మి, పట్కే లక్ష్మీబాయి, లిరంగ్ధల్ గాయత్రి, బి.లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ మెడికల్ కళాశాల పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకోరావాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో నూతన మెడికల్ కళాశాలకు సంబంధించిన పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఎంసీ మార్గ దర్శకాలకు అనుగుణంగా వైద్య కళాశాలను ఏర్పాటు చేయా లని సూచించారు. హాస్పిటల్‌లో ఉన్న పోస్టుల వివరాలు, అర్హతలు తెలియజేసినట్లయితే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయుటకు వీలు పడుతుందన్నారు. అవసరమైన పరికరా లతో పాటు హాస్పిటల్స్‌లోని బెడ్స్ , వైద్య పరికరాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అవి సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని సూచించారు. అవసరం మేరకు పరికరాలను అలంపూర్ ఆసుపత్రి నుంచి తెప్పించాలన్నారు. మెడికల్ కాలేజీలో ప్రొఫెషనల్ అధ్యాపకులు అందరూ కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేసుకో వాలన్నారు. మెడికల్ కాలేజీలకు కావాల్సిన నీరు, విద్యుత్తు వంటి అన్ని వసతులను త్వరితగతిన పూర్తి చేయా లని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రతి ఒక్క అం శాన్ని పరిగణలోకి తీసుకుని,అందరూ సమష్టిగా పని చేసి, మెడికల్ కళాశాలను త్వరగా సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ పార్వతి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ సిద్దప్ప, హాస్పిటల్ సుపెర్దిదేంట్ డా.నవీన్ క్రాంతి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డా.వృశాలి, మిషన్ భగీరథ ఈ.ఈ భీమేశ్వర్ రావు, ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక,కళాశాల మెడికల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం ద్వారా వినూత్నంగా ఆలోచించే వారికి ఇన్నోవేటర్ మంచి వేదిక అని అదనపు జిల్లా కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. వయసు, విద్యతో సంబంధం లేకుండా ఇందులో ఎవరైనా పాల్గొని ప్రతిభ ని చాటుకోవడానికి ముఖ్య వేదిక అని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందులో ఎంపికైన వారికి స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని ఎంపికైన వారికి బహుమతులను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంను అందుబాటులోకి తెచ్చే విధంగా అధికారులు అందరూ వారికి సలహాలు , సూచనలు చేయాల్సిన అవసరం ఉందని, ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోని ప్రతి గడపకు, ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికీ చేరే విధంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా అనగా పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి, గ్రామీణ ప్రాంతాల్లో రైతు వేదికల ద్వారా, పంచాయతీ కార్యదర్శులు గ్రామసభల ద్వారా వివరిస్తూ అత్యధిక ఆవిష్కరణను మన జిల్లా నుంచి నమోదయ్యే విధంగా చొరవ తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.పీ. ఓ వెంకట్‌రెడ్డి, అన్ని మండలాల ఎంపీడీవో, ఏపీఎంలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉప్పేరు పరిధిలోని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సంగాల గ్రామంలో వైద్యాధికారిణి డాక్టర్ ఏంజెల్ మంగళవారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయించుకునేవిధంగా అవగాహన కల్పించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతలపై అవగాహన కల్పించారు. అదే విధంగా, ముందస్తుగా నెలలో కాన్పు ఉన్న వారి గురించి వివరాలను తెలుసుకొని, వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేసుకునేవిధంగా అవగాహన కల్పించారు. ఈ వర్షా కాలంలో నీటిని కాచి చల్లార్చి తాగలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు..

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూయించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో 8 మంది బీజేపీ పార్లమెంటు సభ్యులుగా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ మాచర్ల గద్వాల రైల్వేకు, విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ గిరిజన యూనివర్సిటీకి, మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అలాగే ప్రత్యేక నిధులు ఏవి అని ప్రశ్నించారు.. ఎన్నికల ముందు ప్రధానమంత్రి పలు ఎన్నికల సభల్లో బిజెపి మళ్లీ దేశంలో అధికారంలోకి వస్తే తెలంగాణను అన్ని విధాలుగా బడ్జెట్‌లో ఆదుకుంటామని గొప్పలు చెప్పి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి తెలంగాణకు మొండిచేయి చూపెట్టడం బాధాకరమని అన్నారు.. అన్ని రంగాల్లో బడ్జెట్ తెలంగాణకు మోసం చేసిందన్నారు. తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే మాట్లాడని బీజేపీ తెలంగాణ ఎంపీలు తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి , బండి సంజయ్‌లు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. వీరికి పదవులు ఎందుకు తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే రాజీనామా చేసి ఢిల్లీలో కొట్లాడాలని అన్నారు . బీజేపీ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తెలంగాణకు నిరాశపరిచిందని, తెలంగాణ అంటే శత్రువుగా మోడీ బీజేపీ చూడటం సరికాదని రాజకీయ కారణాలను చూడటం దుర్మార్గం అన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - జడ్చర్ల

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన జడ్చర్ల మండలం గంగపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గోల్కొండ పర్వతాలు అనే వ్యక్తి తన ఇంటి నిర్మాణానికి తెచ్చిన అప్పు ఎలా తీర్చాలని నిన్న సాయంత్రం పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సల నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నిన్న రాత్రి 8 :30 గంటలకు చనిపోయాడు. భార్యా గోల్కొండ పల్లవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

జూరాలకు భారీ వరద 36 గేట్లు ఎత్తివేత

- కొనసాగుతున్న విద్యుత్తి
- ఇన్ఫ్లో 1,65000 అవుట్ ఫ్లో లక్ష 56 వేల 783



ధరూరు: ప్రియదర్శని జూరాల ప్రాజెక్టులోకి సోమవారం ఆల్మట్టి నారాయణపూర్ డ్యాముల నుంచి భారీ ఎత్తున జూరాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. అదే తరుణంలో జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి ఇన్ఫ్లో ఒక్క లక్ష అరవై తొమ్మిది వేల క్యూసెక్స్ రాగా జూరాల ప్రాజెక్టులో 36 గేట్లు వ్యక్తి గేట్ల ద్వారా ఒక్క లక్షల22 వేల 357 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు. జల విద్యుత్ కేంద్రం ద్వారా ఆరు యూనిట్ల నుంచి 29వేల 433 క్యూసెక్కుల తీరును పవర్ నుంచి వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టులు నీటిమట్టం 318. 516 నీటిమట్టం ఉండగా బరగనీరు కిందికి వెళ్లడంతో ప్రస్తుతం నీటి నిల్వ 317.560 ప్రస్తుతం కొనసాగుతోంది. 7.645 టీఎంసీల వాటర్ ఉంచుకొని దిగువ ప్రాంతానికి నెట్టెంపాడుకు 1500 బీమా వన్ 1300 లెఫ్ట్ కెనాల్కు 640 రైట్ కెనాలకు 608 క్యూసెక్కులదిరిని కెనాలకు వదులుతున్నారు. ప్రాజెక్టు మొత్తం మీద దిగువ ప్రాంతానికి ఒక్క లక్ష 56,061 క్యూసెకలదీరని శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం

- విషజ్వరాల బారిన ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- అధికారులు స్పందించాలి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని రాయపురం గ్రామంలో పారిశుద్ధ్యం లోపించింది. దీంతో గ్రామంలో దోమలు అధికమై గ్రామాల్లోని ప్రజలు తీవ్ర జ్వరాలతో డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్నారు. ప్రైవేటు దావఖానాలకు పోయి లక్షల్లో ఖర్చులు పెడుతున్నారు. ఇంత జరుగుతున్న గ్రామ పంచాయతీ పాలకవర్గ మాత్రం గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టడం లేదు. సైడ్ డ్రైన్లు పూడిక తీయకపోవడంతో మిషన్ భగీరథ మంచి నీరు కూడ దుర్వసన రావడం జరుగుతుంది. కోట్ల కాలనీ లో ప్రతిరోజు ఇదే ఇలానే వస్తున్నాయి. మురుగు నీరు అవి పోయిన తర్వాత వచ్చిన నీళ్ల తాగడం వలన విషజ్వరాలు వస్తున్నాయి. మురికి వాసన కంపు కొడుతుంది. దీంతో దోమలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. ఇట్టి విషయం పైన అధికారులు దృష్టి పెట్టగలరని కోరుతున్నారు. చేసేది లేక సొంత ఖర్చులతో బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసి ఎవరి వాళ్లే చల్లుకుంటున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు మంచాలు పట్టి జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఇటు పాలకవర్గం అటు మండల అభివృద్ధి అధికారులు గ్రామాన్ని సందర్శించకపోవడంతో పాటు ఇటు వైద్య బృందం కూడా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ ఈ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

అధ్వానంగా మారిన రోడ్లు..

గట్టు మండలంలోని వివిధ గ్రామాల్లో నుంచి మండల కేంద్రానికి .. గద్వాల జిల్లా కేంద్రానికి ప్రతిరోజు రోడ్ల వల్ల నరకం చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజు బ్యాంకుల మీద తహసీల్దార్ ఎంపీడీవో కార్యాలయం పోలీస్ స్టేషన్ ప్రభుత్వ ఆసుపత్రికి తదితర సొంతం పనుల మీద విధిగా గ్రామాల నుంచి మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి గాని పైగా ప్రజలు రాక పోకలు చేస్తుంటారు. రోజు రోజుకు రోడ్లు మాత్రం అధ్వానంగా మారాయి. గ్రామాల నుంచి వివిధ పట్టణాలకు సొంత పనుల కొరకు రాయచూరు గద్వాల్ , ఐజ, కర్నూల్ , మహబూబ్నగర్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా మారింది. గత పది సంవత్సరాల నుంచి రోడ్లు





అధ్వానంగా మారాయి. దీంతో అత్యవసర సమయాల్లో ప్రయాణించాల్సి వస్తే ఒక్కోసారి ప్రాణాల పోయే పరిస్థితి ఏర్పడుతుంది. 10 నిమిషాల్లో వెళ్లే దారి కూడా గంటల పడుతుందని మండల ప్రజలు అంటున్నారు. కనీసం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పైన గట్టు ప్రాంతంలోని రోడ్లు బాగు చేయాలని గట్టు మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు గుంతలు గుంతలుగా మారాయని, దీనికి తోడుగా భరతమాల్ రోడ్డు పనులు జరుగుతున్న వాటి వలన రోజుకు 100కు పోయిన టిప్పర్లు వాహనాలు తిరుగుతున్నాయి.. దీంతో మరి రోడ్లు అధ్వానంగా మారుతున్నాయి. కనీసం అధికారులు ఒక్కసారి కూడా రోడ్లు పరిశీలించి రోడ్డు వేయాలని ఆలోచన కూడా లేకపోయిందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గట్టు మండలంలోని 27 గ్రామ పంచాయతీలు ఉన్నాయి వాటి నుంచి మండల కేంద్రానికి రావాలంటే రోడ్లు బాగోలేక ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదు. సొంత పనులకు మండల కేంద్రంలో రావాలంటే ప్రతిరోజు చాలా గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి. కనీసం కొత్త ప్రభుత్వం ఏర్పడింది కనుక రోడ్లు బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా లో ఆయా పోలీస్ స్టేషన్ ల పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రాపర్టీ కేసుల లో అలసత్వం చూప కుండా నిర్ణీత సమయంలో చేదించాలని ఎస్పీ టీ .శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదే శించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాల యంలోని సమావేశ హాల్ లో జిల్లాలోని పోలీస్ అధికారులతో ఎస్పీ నెలవారి నేర సమీక్ష సమా వేశం నిర్వహించారు. అందులో భాగంగా ముందుగా జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో ఈ నెలలో జరిగిన నేరాల వివరాలు, అందుకు గల కారణాలు, కొత్త చట్టాల ప్రకారం ఆయా సెక్షన్ ల కింద నమోదవుతున్న కేసుల వివరాలను ఎస్పీ పోలీస్ స్టేషన్‌ల వారీగా పరిశీ లించారు. నమోదైన సూసైడ్ కేసులలో సూసైడ్ చేసుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో ప్రాపర్టీ కేసులు జరిగే ఒదుకు అనువుగా ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి నేరాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని , ఛేదించిన ప్రాపర్టీ కేసులను వెంటనే చేధించాలని, అందుకు అవసరమైన ప్లాన్ ఆఫ్ యాక్షన్, సమాచార సేకరణ ద్వారా నిందితులను గుర్తించి పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ కేసులను ఛేదించాలన్నారు. నమోదైన కేసులలో విచారణ జరుగుతున్న వివరాలు తెలుసుకొని ఎస్‌ఓపీను అనుసరించి, నూతన స్కిల్స్ ను ఉపయోగించి పారదర్శ కంగా విచారణ చేయాలని, తద్వారా మంచి ఫలితాలు రాబట్టాలని అధికారులకు సూచించారు. చార్జీ షీట్ కు అవసరమైన ఎఫ్ఎస్‌ఎల్ రిపోర్టు, మెడికల్ సర్టిఫికెట్స్ పెండింగ్ లేకుండా తెప్పించుకోవాలని, మహిళల మిస్సింగ్ కేసులను వెంటనే ఛేదించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో మండల హెడ్ క్వార్టర్స్‌లలో ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజలు ఆత్మహత్యలకు పాల్పడకుండా , విద్యుత్ షాక్‌కు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ కళా బృందం ద్వారా అవగహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రేవ్ కేసులలో డిటెక్ట్ శాతాన్ని పెంచాలని, పీడీఎస్ అకమ రవాణా కు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, జిల్లాలో నివసిస్తున్న విదేశీయులను గుర్తించి వివరాలు పొందుపరచాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. నిత్యం వాహన తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాలకు సంబంధించి రూ. 25000/- , ఆ పై డబ్బులు పోగొట్టుకున్న సైబర్ నేరాల పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఫ్రీజ్ అయిన అమౌంట్‌ను కోర్టు అనుమతి ద్వారా తిరిగి బాధి తులకు అందజేయాలన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రుణ మాఫీ నీ సైబర్ నేరగాళు అవకాశంగా తీసుకొని మోసాలకు పాల్పడుతున్నారని , మోసపోకుండా ఉండేందుకు ,సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 కు సమాచారం అందించేందుకు రైతులకు అవగహన కల్పించాలని సూచించారు. అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, విజిబుల్ పోలీసింగ్ ను మరింత పెంచాలని ఆదేశించారు. దొంగతనం కేసులను ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డ్ తో అభినందించారు. పట్టపగలు గద్వాల్ టౌన్, గట్టు, మధ్యల బండ లలో ఇండ్లలో దొంతనాలకు పాల్పడిన దొంగను, అయిజ, గట్టు మండలలో దేవాలయాలలో హుండీ దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు దొంగలను గుర్తించే కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రంజిత్, కానిస్టేబుల్స్ చందు, రామకృష్ణ, ఇస్మాయిల్ లను ఎస్పీ ఒక్కొక్కరికీ రూ.2000/- ల క్యాష్ రివార్డ్ అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్, డీఎస్పీ కె.సత్యనారాయణ, గద్వాల్, అలంపూర్, శాంతినగర సీఐ లు బీమ్ కుమార్, రవి బాబు, టాటా బాబు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు, డీసీఆర్బీ, సిబ్బంది, ఐటీ సెల్, సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత

మక్తల్ : మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సామన్ పల్లి గ్రామానికి చెందిన ఎరుమల్ నరేందర్ శెట్టి, జక్లేర్ గ్రామంలోని తన కిరాణా షాపు లో ప్రభుత్వ నిషేధిత అంబర్, జార్ద, గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచారన్న నమ్మదగిన సమాచారం మేరకు.. టాస్క్ ఫోర్స్ , మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి రూ.2,89,055ల విలువ జేసే గుట్కాల డంపును స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పంచనామ అనంతరం నరేందర్ శెట్టి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను ఎవరైనా అక్రమంగా నిల్వ ఉంచిన, రవాణా చేసిన, అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

ఆరు లీటర్ల నాటు సారా స్వాధీనం

నవ తెలంగాణ - పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో అబ్కారీ డిపార్ట్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆరు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసులు కూడా నమోదు చేసి పెంట్లవెల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారికి ఒక సంవత్సరం కాలం బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో కొల్లాపూర్ ఎస్ఐ హనుమంతు, మంజుల, వెంకటేశు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక అదృశ్యం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల పరిధిలోని ఎదిరేపల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక అదృశ్యమైనట్లు బాలిక తల్లిదండ్రులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఎదిరేపల్లి గ్రామానికి చెందిన ముద్దం చెన్నయ్య కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ నెల 19న పిల్లలను ఇద్దరిని ఇంటి దగ్గర ఉండమని చెప్పి వ్యవసాయ పొలానికి వెళ్లి పోయారు. కుమారుడు కాలేజీకి వెళ్లిపోగా కూతురు ఇంటి వద్దనే ఉ న్నారు. వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చి చూడగా కూతురు కనిపించక పోవడంతో గ్రామాల్లోని బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ తెలియలేదు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పై అనుమానం ఉందని గతంలో తమ కూతురును వేదిస్తే పోలీస్ స్టేషన్లో కేసు కూడా పెట్టామని అతడే తన కూతుర్ని కిడ్నాప్ చేసి ఉంటాడని ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కేంద్రప్రభుత్వం మొండి వైఖరి మానుకోవాలి

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్


నవతెలంగాణ- పెంట్లవెల్లి

బీజేపీ ప్రభుత్వం మొండి వైఖరి మానుకోవాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం అందించడం, పోలవరానికి అదనపు సహాయం అందిస్తామని చెప్పడం, బీహార్ కొరకు రూ.21 వేల 400 కోట్లతో 2400 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను అందించి ఇతర రాష్ట్రాలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం తమకు మద్దతు తెలిపిన రాష్ట్రాలకు అధిక నిధులను ప్రకటించి ఇతర రాష్ట్రాలను నిండా ముంచిందని అన్నారు. ఎన్డీఏ కూటమిలో భాగంగా బీహార్ జేడీయూ (12) ఎంపీ , ఆంధ్రప్రదేశ్ టీడీపీ (16) ఎంపీ స్థానాలు అందించి ముఖ్యపాత్ర పోషించాయని కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష ధోరణిని చూపించడం అన్యాయమని అన్నారు. రాష్ట్రాల నుంచి వేలకోట్ల పన్నులు కేంద్రానికి చెల్లిస్తుంటే కేంద్ర బడ్జెట్ మాత్రం కొన్ని రాష్ట్రాలకు పరిమితి చేసి తెలంగాణను నిండా ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న ఏమాత్రం ఫలితం లేదన్నారు. బీహార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కాకుండా దేశంలో ఎన్నో రాష్ట్రాలు వెనుకబడి ఉన్నాయని వాటిని పట్టించుకోకుండా ఎన్డీఏ కూటమి రాష్ట్రాలకు నిధులు సమకూర్చడం సమన్యాసం కాదని, అన్ని రాష్ట్రాలలో సమన్యాయంగా వెనుకబడినటువంటి రంగాలను అభివృద్ధి చేస్తూ కేంద్ర బడ్జెట్ ను కేటాయించాలని కోరారు.

గుంతలమయంగా.. ఆర్అండ్‌బీ రోడ్డు

- ప్రయాణికులకు తప్పని తిప్పలు

నవతెలంగాణ- ఉప్పునుంతల



ఓవర్ లోడుతో ఇసుక టిప్పర్లు నిత్యం రవాణా కొనసాగుతుండగా కుంగినా ఆర్ అండ్ బీ రోడ్ అదే రోడ్ మీదా ప్రయా ణిస్తున్న అధికారులకు పట్టింపు లేదా అని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఉప్పునుంతల మండలము మొల్గర గ్రామం సమీపంలో పీఏసీఎస్ గోదాం సమీపంలో ఆర్ అండ్ బీ రోడ్డు కుంగిపోయి వర్షపు నీళ్ళు మల్లుకొని ప్రయాణికులు, ద్విచక్ర వాహనాలకు ఇబ్బందిగా ఉన్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు కోరారు. గత కొన్ని రోజుల క్రితం నుండి ఓవర్ లోడ్ తో వెళుతున్న ఇసుక టిప్పర్లు అనునిత్యం ప్రయాణించడంతో రోడ్డు పూర్తిగా కుంగిపోయింది. వర్షాలు రావడం తో నీళు మల్లుకొని గుంతలు ఏర్పాడి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది. రోడ్డు మీద వచ్చి పోయేప్రజలు రాత్రి రాత్రి వాగుల కిలోమీటర్ల కొద్ది రోడ్డు వేసి ఇసుక తరలించుకపోతున్నారు. ఇక్కడ రెండు టిప్పర్ల మొర్రం పోసిపోవచ్చు కదా అని ప్రజలు కోరుతున్నారు. అధికారులు దీనిపై చొరవ చూపి తాత్కాలికంగా ప్రజలు వాహనాలు వచ్చి పోయే విధంగా చూడాలి అని లేని యెడల సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌ని కలిసి మెమొరండం ఇవ్వడం జరుగుతుంది అని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రతి విద్యార్థి కొత్త ఆవిష్కరణలు చేయాలి

- కళాశాల ప్రిన్సిపాల్ జీ. మాధవి

నవతెలంగాణ - కందనూలు

సమాజంలోని ప్రతి సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం కనుగొనడానికి యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటా ఇన్నోవేషన్ 2024 కార్యక్రమం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నాగర్ కర్నూల్ లో ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీవాణి పాల్గొని విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. యువత సమా జంలోని వ్యవసాయం ,దివ్యాంగుల సమస్యలు ,ప్రభుత్వ పథకాలు, ట్రాఫిక్ నిబంధనలపై, ప్రమాదాల బారిన పడకుండా తప్పించుకొనుటకై కొత్త కొత్త ఆవిష్కరణలు, సామాజిక సమస్యలపై అవగాహన కొరకు ఇతర ఇన్నోవేటివ్ ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేయాలని వాటిని 100 పదాలకు మించకుండా లేదా రెండు నిమిషాల నిడివి గల వీడియోలు తయారు చేసి 9100678543 వాట్సాప్ ద్వారా పంపాలని అన్నారు. వాటిని ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజు జిల్లా అధికారులు పరిశీలించి తగిన ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి యువతను ప్రోత్సహించాలని ప్రభుత్వం సంకల్పించిందని , ప్రభుత్వపరంగా ప్రోత్సహించి బహుళ ప్రాచుర్యములోనికి తేవడానికి ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఇంటింటా ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ శ్రీవాణి అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వయసు నుండే సైంటిఫిక్ ఆలోచనలు, కొత్త స్టార్టప్పులు, వాటిని డెవలప్ చేసే విధానము అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం విద్యార్థులకు యువతకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం అధ్యాపకులతో కలిసి ఇంటింటా ఇన్నోవేటివ్ 2024



కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బగవేని నరసింహులు, ఇందువాసి రవి ప్రకాష్ , హరిత, తస్కీన్ హిప్నా, భయ్య రాజయ్య,గఫూర్ సిద్దీఖీ, ప్రసన్నలక్ష్మి ,శిరీష ,పరమేశ్వరి , చంద్రశేఖర్ ,విష్ణు విద్యార్థులు పాల్గొన్నారు.

తమ బాధలు పట్టించుకోండి సారూ..!

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో గల బీసీ కాలనీలోని 17 వ వార్డులో కొన్ని రోజుల నుంచి కురుస్తున్న ముసురుకు కాలనీలో దారులన్నీ బురదమయంగా మారిపోయాయి. ప్రజలు ఇండ్ల నుంచి బయటికి వెళ్లాలంటే బాటలో జారి ఎక్కడ బురదలో పడి పోతమోనని భయపడుతున్నారు. గత జూన్ నెలలో వర్షాలు పడ్డప్పుడు కూడా కాలనీలోని దారులు జారుడు బురదగా మారడంతో టౌన్ లోకి వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని కాలనీవాసులు తెలిపారు. వర్షాలు పడ్డప్పుడు రోడ్లపై మోకాళ్ళ క్రింది దాకా నీళ్ల నిలవడంతో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, వృద్ధులు, రోగులు హాస్పిటల్ వెళ్ళుటకొరకు ఆటోలు, ఇతర వాహనాలు రాకపోవడంతో నానా ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. ప్రస్తుతం బయటకు వెళ్లి మంచినీళ్లు తెచ్చుకోవడం కష్టమైందని, కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, కరెంటు స్తంభాలు, వీధిలైట్లు లేకపోవడంతో చీకట్లో నడవడం కష్టమైందన్నారు. ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని వాపోయారు. కిందటి సారి బురదలో కూర్చొని నిరసన తెలిపిన ప్రజా ప్రతినిధులు కొద్దిగా స్పందిస్తున్నట్లు కనిపించారు. ఆపైన కాలనీ ప్రజలను అంతా గాలికి వదిలేసారని, అష్ట కష్టాలు



పడుతున్న తమను ఆదుకోవాలని మంగళవారం బీజేపీ నాయకులు కాలనీ ప్రజలతో కలిసి ముని సిపల్ కార్యాలయంలో మేనేజర్ అబ్దుల్ సయామ్ కు వినతి పత్రంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎలిమే రాము, నాయకులు వారధి శ్రీను, జాజాల కృష్ణ, వంకేశ్వరం రాము, భరత్, బీసీ కాలనీ అధ్యక్షులు బాలరాజు, రమేష్, వెంకటేష్, సాయమ్మ బ్రహ్మాచారి, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.